# అంబేడ్కర్! సమరసింహా



రావూరి ఏకాంబరం

S. Lahoraddhi Karna.
Lecturer in History
Ramachandrapuram.

# అంబేడ్కరో!
# సమరసింహ

(కవితా సంపుటి)

రావూరి ఏకాంబరం

ప్రథమ ముద్రణ :
ఆగస్టు, 1984

ప్రతులు : 1500

ముద్రణ :
శ్రీధర్ ఆర్ట్ ప్రింటర్స్
ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.

కవర్ డిజైన్ : చందు

ఫోటో : టి. శ్రీరాములు
స్టూడియో నటరాజ్, హైదరాబాద్-28.

హక్కులు : రచయితవి

**వెల : 6-00**

ప్రతులకు :
రావూరి ఏకాంబరం
బండి వీరాబాయి హౌస్
డేవిడ్ స్ట్రీట్, వెట్జోనిపేట
విజయవాడ - 500 016.

32,. అంబేద్కర్ నగర్,
కుల్సుంపుర, హైదరాబాద్ - 500 267

ప్రచురణ :
**రావూరి ఏకాంబరం సాహితీ**
**ప్రచురణ కమిటి**
హైదరాబాద్

# ముందు మాట

ప్రముఖ అంబేద్కరీయులు, ప్రజాకవి శ్రీ రావూరి ఏకాంబరం రచనలు ప్రచురణకై గత సంవత్సరం ఒక కమిటీ ఏర్పాటుకావడం ఈ సాహిత్యాభిమానులందరికి తెలుసు. సకాలంలో అనుకున్నంత సహకారం లభించక పోవడమే కాకుండా కొన్ని యితర కారణాలవల్ల ఈ పుస్తక ప్రచురణలో జాప్యం జరిగింది. అభిమానులు, విరాళాలిచ్చిన దాతలు ఆలస్యానికి మన్నించమని కోరుతున్నాం. మిత్రులంతా ముఖ్యంగా అంబేద్కరీయులు ఎదురుచూస్తున్న ఈ గ్రంథాన్ని ఆలస్యంగానైనా అందించగలిగినందుకు సంతోషపడుతున్నాం.

ఇందలి రచనల్లోని భావాలు ఏకాంబరంగారి నెరిగినవారికి క్రొత్తవేమీ కాదు. ఆనాడు సుమారు ఒక దశాబ్దం పైగా 1944-56 మధ్య-అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆంధ్రదేశ పర్యటన లగాయితు ఆయన మహాపరినిర్వాణం వరకు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల్లో అంబేద్కర్ ఉద్యమం సాంఘిక సాంస్కృతిక రాజకీయ రంగాల్లో ఉధృతంగా కొనసాగడానికి శ్రీ ఏకాంబరంగారి రచనలు ముఖ్యంగా ఆశువుగా చెప్పి పాడిన గేయాలు, పాటలు, పద్యాలు ఎంతగానో దోహదం చేశాయనడంలో అతిశయోక్తి ఏమీలేదు. నేటి కవి గ్రంథస్తంకావడం ముదావహం. నాటినుంచి నేటివరకూ రాజీలేని అంబేద్కరీయు డీయన.

ఇంకనూ గేయాలు, పాటలు ఎన్నో సేకరించవలసి యున్నది. అవి ముందు ముందు ప్రచురణ కానున్న సంపుటాల్లో రాగలవని ఆశిస్తున్నాం.

ఈ పుస్తక ప్రచురణలో ఆర్థిక సహాయమందించి సహకరించిన మిత్రులందరికి ధన్యవాదాలు. ముఖ్యంగా న్యాయమూర్తి శ్రీ కొత్తపల్లి పున్నయ్య గారి ప్రోత్సాహం, సహకారం లేకపోతే ఇప్పటిలో ఈ ప్రచురణ వెలువడటం

సాధ్యమయ్యేది కాదు. వారికి మా కృతజ్ఞతలు. ముద్రణ విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ చూపిన కార్యదర్శి శ్రీ పి. వి. రావుకు సహాయ కార్యదర్శులు గనుమల జ్ఞానేశ్వర్, ఎస్. రామకృష్ణ, కమిటీసభ్యులు శ్రీ కె శ్యామసుంద రెడ్డి గార్లకు కృతజ్ఞతాభి వందనాలు.

శుద్ధ వ్రాత ప్రతి తయారు చేయడంలో సహకరించిన సమాచార శాఖలో ఉద్యోగి శ్రీ పి. కమలాకర్‌కు, కృతజ్ఞతలు. ఈ సంపుటిలో ఏవైనా ముద్రణ దోషాలున్నట్లయితే మలి ముద్రణలో సవరించుకుంటాం.

ఈ పుస్తకంపై అభిప్రాయాలు వ్రాసిన జస్టిస్ శ్రీ కె. పున్నయ్య, శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, శ్రీ జి. సురమౌళి, శ్రీ బొజ్జా తారకం గారలకు మా పట్ల సాదరాభిమానంతో స్వల్ప వ్యవధిలో ముద్రించి యిచ్చిన శ్రీధర్ ఆర్ట్ ప్రింటర్సు, ఖైరతాబాద్ వారికి కూడా మా ప్రత్యేకాభి వందనాలు.

| | |
|---|---|
| **భూషి రామదాసు** | **బి. హెచ్. తిరుపతి** |
| అధ్యక్షులు | కోశాధికారి |

శ్రీ రావూరి ఏకాంబరం సాహితి ప్రచురణ కమిటి



# ఆశీస్సులు

**జస్టిస్ కొత్తపల్లి పున్నయ్య**

( ఆం॥ ప్ర॥ హైకోర్టు న్యాయమూర్తి )

శ్రీ రావూరి ఏకాంబరంగారు రచించిన పద్య కవితలు ఇన్నాళ్ళకు గ్రంథ రూపంలో ప్రచురించబడి వెలుగులోకి రావడం ఆనందంగా వుంది.

1983 డిసెంబరు 6వ తేదీన డాక్టరు అంబేద్కరు వర్ధంతి సభను అంబేద్కరు యువజన సంఘంవారు నా అధ్యక్షతన జరిపించారు. ఆ సభలో శ్రీ ఏకాంబరము కవిగారు కూడా ప్రసంగిస్తూ ఆశువుగా డాక్టరు అంబేద్కరు పై కొన్ని పద్యాలు పాడారు. సభాసదులు చేసిన కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. నా అధ్యక్షోపన్యాసములో శ్రీ ఏకాంబరంగారి కవితలు ఒక పుస్తక రూపంలో ప్రకటించుట ఎంతైనా అవసరమని, ఆయన రచనలు గ్రంథరూపంలో ప్రచురించే బాధ్యత అంబేద్కరు యువజన సంఘము వారు చేపట్టవలెనని అభ్యర్థించాను.

ఆ తర్వాత కొంతకాలానికి అంబేద్కరు యువజన సంఘానికి సంబంధించిన కార్యకర్తలు మాయింటికి వచ్చారు. వారిలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి జాయింట్ డైరెక్టరు (రిటైర్డ్) శ్రీ రామదాసుగారు, అంబేద్కరు ఉద్యమ పితామహులలో ఒకరైన శ్రీ భూపతి తిరుపతిగారు, అంబేద్కరు యువజన సంఘం అధ్యక్షులు శ్రీ ఎం. ప్రేమ్ కుమార్‌గారు, డాక్టర్ ఎస్. మాధవరావుగారు, శ్రీ గురుగుంటిగారు, శ్రీయుతులు పి. వి. రావు, గనుమల జ్ఞానేశ్వర్, యస్. రామకృష్ణ, ఎం సత్యనారాయణమూర్తి మొదలైన వారున్నారు. శ్రీ ఏకాంబరం గారి రచనలు గ్రంథరూపంలో ప్రచురించు విషయమై చర్చించాము. తరువాత "ఏకాంబరం సాహిత్య ప్రచురణ కమిటీ"ని ఎన్నుకొనుట జరిగినది. ప్రచురణ

కవసరమైన నిధిని సేకరించి, శ్రీ ఏకాంబరం రచనలను గ్రంధరూపములో ప్రచురించే బాధ్యత ప్రచురణ కమిటీ తీసుకొన్నది.

శ్రీ ఏకాంబరంగారు రచించిన పద్యకవితలలో ఉత్తమమైనవి కొన్ని ఏరి కూర్చి "అంబేద్కరో సమరసింహ" అనే పేరుతో కవితా సంపుటిని ప్రచురణ కమిటీ వారు వెలువరించుచున్నందుకు నా కెంతో సంతోషముగా వుంది.

ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి ప్రచురించిన ఈ కవితా సంపుటిని ఈరోజు ( తే 19-8-1934 దీని) లోకాయుక్త జస్టిస్ శ్రీ ఆవుల సాంబశివరావు గారి అధ్యక్షతన జరిగే గ్రంధ ఆవిష్కరణ మహోత్సవ సభలో జస్టిస్ శ్రీ పి. ఏ. చౌదరిగారిచే ఆవిష్కరింప బడుట ముదావహము.

మహా మేధావులు, న్యాయశాస్త్ర నిష్ణాతులు, సాహిత్యవేత్తలు, మానవతా వాదులైన లోకాయుక్త న్యాయమూర్తి శ్రీ సాంబశివరావు, న్యాయమూర్తి శ్రీ పి. ఏ. చౌదరి గారలు యీ ఆవిష్కరణోత్సవములో పాల్గొనటం వల్ల యింతవరకు మరుగున పడిపోయి ఉండిన శ్రీ ఏకాంబరం, మహాకవిగా వెలుగులోకి వచ్చారు. వారి జీవితములో యిదొక అపూర్వ విజయమని భావిస్తున్నాను.

ఈ పుస్తకంలోని పద్యాలన్నీ ఆసాంతం చదివి ముగ్ధుడనయ్యాను. కవితలన్నీ పద్యరూపములో లలిత లాలిత్యమైన పదవిన్యాసాలతో, మధుర భావాలతో సుమనోజ్ఞంగా, గల గలా సెలఏరులా ముందుకు పరుగెడుతున్నట్లున్నాయి

పద్యకవిత తెలుగు భాష సంతరించుకొన్న విశిష్ట సంపద. పద్యము వ్రాయడమంటే సులభము కాదు. పద్యరచనకు ఛందస్సు క్షుణ్ణంగా తెలిసుండాలి యతి, గణ, ప్రాసలపై అవగాహన ఉండాలి. ఇవన్నీ పద్యములో ఒక క్రమపద్ధతిలో, భావం చెడకుండా, నిర్వహించబడాలి. అందుకనే పద్యము వ్రాసే కవికి భాషపై తగు అధికారము, ప్రజ్ఞా ప్రాభవములు కలిగి ఉండాలి ఇవన్నీకలిగిన వారు కాబట్టే శ్రీ ఏకాంబరంగారు పద్య కవితనే చేపట్టారు.



ఈ కవితా సంపుటిలో నలభై ఆరు శీర్షికలలో వివిధ విషయాల గూర్చి విజ్ఞానదాయకంగా, విమర్శనాత్మకంగా ప్రతిభావంతంగా పద్య కవితను అందించారు శ్రీ ఏకాంబరంగారు. పద్యాలన్నీ శ్రీ ఏకాంబరంగారి నిశిత విమర్శనా శక్తికి, అమోఘమైన కవితా శక్తికి నిదర్శనాలు. దళితుల మధ్య పుట్టి, పెరిగి దళిత మహాజన నాయకుడైన డాక్టరు అంబేద్కరు నిర్వహించిన సాంఘిక విప్లవ ఉద్యమాలలో, రాజకీయ పోరాటాలలో పాల్గొని సంతరించుకున్న అపారమైన అనుభవాలకు కవితా రూపమే యీ కవితా సంపుటి.

అస్పృశ్యునిగా, అంటరానివానిగా పుట్టి, సాంఘిక అసమానతా జాడ్యానికి లోనయిన వాడు శ్రీ ఏకాంబరం కవి. అందుకనే సమసమాజ స్థాపనకు, సాంఘిక విప్లవము కావాలంటాడీయన. సమసమాజ స్థాపనకు సాంఘిక విప్లవము కోరినవారు అట్టి సాంఘిక విప్లవము సాధించుటకు కుల నిర్మూలనోద్యమము సాగించిన వారు ఈ దేశములో ముగ్గురే ముగ్గురని ఈ కవియొక్క దృఢమైన అభిప్రాయము వారు భారత దేశములో డాక్టరు అంబేద్కరు, ఆంధ్ర దేశములో కవిరాజు, తమిళనాడులో పెరియారు. ఆ సిద్ధాంతాన్ని నమ్మినవాడు, కోరినవాడు కావున శ్రీఏకాంబరము కవి యీ సాంఘిక విప్లవ మూర్తి త్రయాన్ని భావ విప్లవ సామ్రాజ్య ప్రభుత్రయమ్ముగా తన కవితా సంపుటిలో మొదటి పద్యములో చిత్రించి వారి పట్ల తనకుండే గౌరవాన్ని ప్రదర్శించు కున్నాడు. అంతే కాదు యీ పద్యము శ్రీ ఏకాంబరముగారి సాంఘిక విప్లవ తత్వాన్ని కూడా ప్రస్ఫుటం చేస్తుంది.

తే॥గీ॥ ఉర్వి డాక్టరంబేద్కరు ఉక్కుపిడుగు
ఆంధ్ర దేశాన కవిరాజు అగ్గిపిడుగు
దక్షిణాదిని పెరియరుద్ధండ పిడుగు
భావ విప్లవ సామ్రాజ్య ప్రభుత్రయమ్ము

ఈ గ్రంధంలో అభ్యుదయకరమైన, విజ్ఞాన దాయకమైన పద్యాలెన్నో ఉన్నాయి. అందులో ఒకటి యిక్కడ ఉదహరించుట అవసరమని భావిస్తున్నాను. దిక్సూచి అనే 4వ శీర్షికలో పదో పద్యం :

సీ॥ పోయెను బుద్ధుడు పోయె నశోకుడు
పర హస్తగతమయ్యె బౌద్ధమతము
శంకరాచార్యుడు శంఖంబు పూరించె
ఘోరదురంతాలు జరిగిపోయె
అణగారిపోయిన హైందవ సర్పము
కసిదీర బుసగొట్టి కాటువేసె
బలియయ్యె బౌద్ధము బలియయ్యె ఘన సృష్టి
పరదేశముల కేగె బౌద్ధమతము

ఆ॥వె॥ పుట్టినాడ వీవు పునరుద్ధరించితి
బౌద్ధ ధర్మ ఖనిని శుద్ధిజేసి
తిరిగి భారతోర్వి పరవళ్లు ద్రొక్కెరా
నవ్య బౌద్ధ ధర్మ కావ్యశిల్పి.

ఈ సంపుటిలో డాక్టరు అంబేద్కరు ఆలోచనా సరళిని ప్రతిబింబించేవి, ఆర్థిక, సాంఘిక సమస్యలను శాస్త్రీయ దృక్పథముతో ఆలోచింప జేసేవి, మతపరమైన సమస్యలకు, ఆచార వ్యవహారములకు హేతువాద, శాస్త్రీయ దృక్పథముతో విమర్శించి, సత్యాన్వేషణకు పురిగొల్పే కవితలు ఎన్నో ఉన్నవి. కొన్ని మాత్రమే ఉదాహరిస్తున్నాను.

4 వ శీర్షికలోని 17 వ పద్యము :

సీ॥ గాంధేయు లున్నారు కలరు రాయిస్టులు
దళిత జాతులు యందు దండిగాను
జయప్రకాశీయులు లోహియా శిష్యులు
కలరు దళితులందు కొల్లలుగను
మార్క్సిస్టు లున్నారు మావోయిస్టు లున్నారు
దళిత జాతులయందు దండిగాను
అగ్ర కులజులందు నంబేద్కరీయుడు
ఒక్కడైన గలడె యెక్కడైన



ఆ॥వె॥ వంద్ర జెప్పగాక హిందూ కులోన్మాది
తల వంచనులేడు దళిత ముందు
కుక్కబుద్ధి పోదు యెక్కడికేగిన
పీడిత జననేత ! భీమరాయ ! !

"పాడిగట్టినారు" అనే ఏడవ శీర్షికలోని 4వ పద్యం శ్రీ ఏకాంబరం గారి విషయ పరిశీలనా సామర్థ్యానికి, విషయాన్ని చమత్కారంగా చెప్ప గలిగే సామర్థ్యానికి చక్కని ఉదాహరణ.

సీ॥ సృష్టించి కులమును సృష్టించి కులవృత్తి
కలిపి వేసెను రెండు చీలకుండ
ఆలమగలవోలె కులమును కులవృత్తి
కలిసి మెలసి సాగు చీలకుండ
వీడిపోదు కులము వీడదు కులవృత్తి
సంక్రమించును వారసత్వముగను
ఏ దేశ మేగినా నెందుకాలిడినను
తరలి వచ్చును రెండు తరముకొంచు

ఆ॥వె॥ ఈ విషవలయమ్ము హిందూ సమాజమున్
జావ గార్చివేసె జంపె ప్రతిభ
పనులు దొరకవాయె పస్తులు మస్తాయె
సమ సమాజనేత ! భీమరాయ ! !

ఈ కవి హిందూ శాస్త్ర పరిశీలనలో కనుగొన్న "నిజాలు" ఎంత సునిశితంగా శాస్త్రీయంగా, ఆధునికంగా, అభ్యుదయకరంగా, విప్లవాత్మకంగా ఉంటాయో ఎనిమిదవ శీర్షికలో మూడవ పద్యాన్ని పరిశీలిస్తే అవగతమవుతుంది.

సీ॥ స్పర్శ నిషేధించి యస్పృశ్యులను జేసె
ధర్మశాస్త్రములు దళితప్రజల
విద్యా నిషేధించి వింత పశువుల జేసె
ధర్మశాస్త్రమ్ముల దళిత ప్రజల

ఆస్తి నిషేధంచి యరిపేద లంజేసి
ధర్మశాస్త్రమ్ముల దళిత ప్రజల
ప్రజ్ఞ నిషేధంచి బానిసలను జేసె
ధర్మ శాస్త్రమ్ములు దళిత ప్రజల

ఆ॥వె॥ కాల దోషములను కాల్దన్ని యీనాటి
శాసనాల నోరు మూసివేసి
కాటు వేయు చుండె దుష్ట నిషేధాలు
పీడిత జననేత ! భీమరాయ ! !

మరో పద్యాన్ని కూడా పరిశీలించండి

ఆ॥వె॥ చచ్చి బ్రతికినావు చట్టము జేయంగ
అంటరానితనము నంతు దేల్చ
"అంటు" చావ దాయె హతమయ్యె చట్టలు
పీడిత జననేత ! భీమరాయ ! !

నేటి ప్రజాస్వామ్యం ఎంత దయనీయం గా, ఎంత దురవస్థలో ఉందో పదమూడవ శీర్షికలోని ఎనిమిది పద్యాల్లో సమగ్రంగా చెప్పారు.

అదే శీర్షికలోని నాల్గవ, ఐదవ పద్యాలు :

ఆ॥వె॥ ప్రజలె ప్రభువులంచు ప్రజలను నమ్మించి
పదవి చిక్కగానె బలిసి పోయి
పశులకూడి ప్రజల బడితె బాజాపట్టు
పీడిత జననేత ! భీమ రాయ ! !

ఆ॥వె॥ హద్దుమీరి పోవు నధికార దాహము
అదుపు దప్పిపోవు నక్రమాలు
గాడి తప్పిపోవు ఘన ప్రజాస్వామ్యమ్ము
పీడిత జననేత ! భీమరాయ ! !



బ్రాహ్మణాధిక్యతను పెంచి పోషించే గ్రంథాలు వ్రాశారని వ్యాస వాల్మీకులను కూడా శ్రీ ఏకాంబరం విమర్శించారు. వారు సృష్టించిన సాహిత్యాన్ని దుయ్య బట్టారు. బ్రాహ్మణేతరులను మానసిక బానిసలను చేశారని అన్నారు.

తే॥గీ॥ మానసిక బానిసల జేసె మారకుండ
బ్రాహ్మణేతర కులముల బాడుచేసి
సుస్థిరము జేసె బ్రాహ్మణ భుక్తి ముక్తి
భీమరాయ ! అంబేద్కరో సమరసింహ ! !

అందులోనిదే 9 వ పద్యం :

ఆ॥వె॥ హేతువాద దృష్టి బ్రతుకుచు బ్రాహ్మణుల్
బ్రాహ్మణేతరులను భ్రమల ముంచి
యేలుచుండె ద్విజులు హిందూ సమాజమున్
పీడిత జననేత ! భీమరాయ ! !

ఈ కవి భగవద్గీతను విమర్శిస్తూ భగవద్గీతఅనే 19వ శీర్షికలో ముప్పై పద్యాలు వ్రాశారు. విమర్శ చాలా నిశితంగా హేతువాద పూరితంగా ఉంది. కవికున్న విషయ పరిజ్ఞానానికి, తార్కిక సామర్థ్యానికి ఈ పద్యాలు మచ్చు తునకలు.

ఈ శీర్షికలోని 5 వ పద్యం :

సీ॥ కర్మ షట్కపు సృష్టి కల్లయో జీవాత్మ
కర్మ పునర్జన్మ కనులు దెరచె
భక్తి షట్కములేని పరమాత్మ సృష్టించి
సృష్ట్యధిపతి జేసి దేవ దేల్చె
అజ్ఞాన షట్కము విజ్ఞాన ధ్వంసిని
అద్వైత సిద్ధాంత మంట గట్టె
షట్క పవిత్రయమ్ము శాఖ్యర్షి సృష్టిని
భూస్థాపితము జేసె బుసలు గొట్టె

ఆ॥వె॥ కాళ్లు కనులు వచ్చి కర్మ సిద్ధాంతమూ
కాల కూట విషము చిలకరించి
వన్నె చిన్నె లద్దె వర్ణ వ్యవస్థకు
సమ సమాజనేత ! భీమరాయ ! !

ఆదే శీర్షికలోని 7వ పద్యము

సీ॥ బుద్ధుడు ధ్వజమెత్తి వైదిక మతముపై
కూకటి వేళ్ళతో క్రుంగిపోయె
మత మూఢ్యములు పోయె గతకాల స్మృతులయ్యె
యజ్ఞాది కర్మలు అంతరించె
వేదాలు కొడిగట్టి భేదాలు పోయెను
స్వాగతమ్ము పలికె స్వర్ణయుగము
కుట్ర పన్ని నటులు క్షుద్ర భగవద్గీత
వ్రాసి బుకాయించి వక్రగతుల

ఆ॥వె॥ నిగ్రహించె బౌద్ధ ధర్మ ప్రవాహమున్
వన్నె చిన్నెలద్ది వసనుబోయ
వైదికము తిరిగి పంజాను విప్పెను
వేద ధర్మజ్ఞాని ! భీమరాయ ! !

అందులోనిదే 25వ పద్యం :

కం॥ కులమే భగవద్గీతకు
బలమును కలిమియు ఘనతయు ప్రాణము పసయున్
కులమే గీతా ధర్మము
కులమే వ్యసనము కువలయ నేతా !

27వ పద్యములో కవిగారిచ్చే హితవు పరిశీలించండి.

కం॥ దండుగ వేద పురాణాల్
దండగ వేదాధ్యయమునకు దండగ యజ్ఞాల్
దండగ భగవద్గీతయు
పండిత సత్కారములను దండుగ భీమా !



మహాకవి ఏకాంబరంగారు భావ స్వాతంత్ర్యం కల కవి. రాజకీయ, ఆర్థిక, సాంఘిక సమస్యలపై నిశిత విమర్శకుడు. డాక్టర్ అంబేద్కరు సాహిత్యాన్ని కూలంకషంగా చదివి దానిపై సమగ్రమైన అవగాహన కలిగిన మేధావి. కుల వ్యవస్థ నిర్మూలన కోరే సాంఘిక విప్లవకారి. తన భావాలను సూటిగా, స్పష్టంగానే గాక వ్యంగ్యంగా, అధిక్షేపంగా, చమత్కారంగా కూడా తన పద్యాల్లో వెల్లడించారు. కాబట్టి ఏకాంబరంగారు నా దృష్టిలో ప్రజాకవి, అభ్యుదయకవి, మరి విప్లవ కవి కూడా !

హిందూ సమాజంలోని కులవ్యవస్థ ఎంత దోష భూయిష్టమైనదో ఎన్నో పద్యాల్లో చెప్పారు అంతేకాదు కులవ్యవస్థ సృష్టించిన అసమానతలు, అనర్థాలు, అనైక్యత, కుట్రలు, కుతంత్రాలను బాహాటంగా తన పద్యాల్లో బయట పెట్టారు. అస్పృశ్యులుగా, అంటరానివారిగా, సంఘ బహిష్కృతులుగా కోట్లాది మంది దళితులు నిత్యం ఎన్నో బాధలకు అవమానాలకు, అగచాట్లకు, అత్యాచారాలకు గురవుతుండడం శ్రీ ఏకాంబరంగారు భరించలేక తన కవితా ఖడ్గాన్ని ఝళిపించి కులరక్కసిపై వీర సమరం సాగిస్తున్నారు. తన సహచరులు అస్పృశ్యత కారణంగా అనుభవించుచున్న బాధలే ఆయన హృదాంతరాళము నుండి నయాగరా వలె యీ విప్లవ కవితను ప్రవహింప జేసాయి.

శ్రీ ఏకాంబరముగారు కుల, మత విబేదాలను, బలపరిచే శాస్త్రాలను సంస్థలను, వ్యక్తులను, పార్టీలను జంకు గొంకూలేకుండా తన కవితల ద్వారా విమర్శించి ఆ విభేదాలను నిర్మూలించుటకు తన కవితాస్త్రాన్ని ప్రయోగించారు కులవ్యవస్థ నిర్మూలనకు జీవిత పర్యంతం కృషి చేసిన డాక్టరు అంబేద్కరును ఆదర్శంగా తీసుకొని కవిత లల్లారు. ఈ సంపుటిలోని ప్రతి పద్యాన్ని "అంబేద్కరు" మకుటంతో ముగించి డాక్టరు అంబేద్కరుపట్ల తనకుంచిన అకుంఠిత గౌరవాన్ని ప్రదర్శించుకొన్నారు యీ కవి.

ఈయన విమర్శకు గురికాని నాయకుడుగాని, పార్టీగాని, వ్యవస్థగాని, సంస్థగాని లేదు. విమర్శించుటలో ఈకవి స్వపర బేదాలు పాటించలేదు. లోపాలున్న ఎవరినీ విడిచిపెట్టలేదు. అందరినీ ఒకేరీతిగా విమర్శించారు ఏకాంబరంగారు.

'కులాంతర వివాహములు' అనే 5వ శీర్షికలోని రెండో పద్యంలో స్వకులస్థులను, బ్రాహ్మణేతరులను యిలా విమర్శించారు.

సీ॥ బ్రాహ్మణులు నయము బారులు దీరుదు
రస్పృశ్యులను బెండ్లి యాడగాను
కత్తుల మాయును కదమ కులజు లెల్ల
రస్పృశ్యులను బెండ్లి యాడుటన్న
వేలాది చిల్లర కులముల వారెల్ల
వర్ణ సాంకర్యమున్ జేరనీరు
మాలలు మాదిగల్ మడిగట్టు కొందురు
అంతర్వివాహాల గొంతు నులుము

ఆ॥వె॥ చీదరించుకొనుచు స్వీయ వ్యవస్థను
ద్విజులు కొంతమంది మారి ధ్వజము నెత్త
కినుల దెరవ రేల కడగొట్టు కులజులు
పీడిత జననేత ! భీమరాయ !!

"దళిత మేధావులు" శీర్షికలోని 5వ పద్యంలో దళిత మేధావులను యిలా విమర్శించారు.

సీ॥ దళిత మేధావులు కులమెత్తు కొలువుకై
మరికెత్తరు కులము మరుక్షణాన
దళిత మేధావులు కులమెత్తు పదవికై
మరికెత్తరు కులము మరుక్షణాన
అగ్ర కులజులు మెచ్చ పరువెత్తు తిరుపతి
గుండు గొట్టించును గొప్పచెప్ప
కమ్మల మంచును కాపుల మంచును
గొల్లల మంచును సొల్లు కక్కు



ఆ॥వె॥ ఎంత దాచుకొన్న కంతల గొట్టుచు
ఉబికి వచ్చు కులపు గబ్బు కంపు
దాచుకొన్న కులము దాగదు దాస్యము
పీడిత జననేత ! భీమరాయ !!

20వ శీర్షిక "అరసం-విరసం"లో రెండవ పద్యం-

ఆ॥వె॥ అడ్డుగోడ కులము అడ్డ మస్పృశ్యత
వర్గదృష్టి జంపు ప్రగతి జంపు
అడ్డుగోడ మరచి యరచెద రేలరా
సమ సమాజనేత ! భీమరాయ !!

నాల్గవ పద్యము

ఆ॥వె॥ పిట్సుబర్గులోన వెంకన్న ప్రతిమను
దర్శనంబుజేసి పరవశించి
మోస కవితలల్లు శ్రీశ్రీయా ? మార్క్సిస్టు
విప్లవాలరేడ ! భీమరాయ !!

శ్రీ ఏకాంబరం చేసిన కొన్ని విమర్శలు, వ్యాఖ్యానాలతో కొందరము ఏకీభవించలేకపోయినా, ఆయన విమర్శలు ఘాటుగా, తీవ్రంగా ఉన్నాయని భావించినప్పటికీ ఈ కవి ధ్యేయం కుల వ్యవస్థ మూఢ ఆచారాల నిర్మూలన, జాతి సమైక్యత, సమసమాజ స్థాపన అనీ, ఈ ఆశయాల సాధనకే చిత్తశుద్ధితో, హేతువాద దృష్టితో చేసిన విమర్శలని గుర్తించాలి.

ఈయన కవిత్వం సంఘాన్ని చైతన్యవంతం చేయుటకు ఉద్దేశింపబడింది. మూఢాచారాల నిద్రమత్తు వదిలించాలంటారు అభ్యుదయ కవులు. కాని ఆ మూఢాచారాల నిద్రమత్తుకు కారణం కుల వ్యవస్థ అనీ, ఆ కుల వ్యవస్థ నిర్మూలించనిదే మూఢాచారాల నిద్రమత్తు వదలదనే నగ్న సత్యాన్ని ఆ కవులు గుర్తించ లేదు.

కుల వ్యవస్థ పునాదులను పెకిలించి వేయడానికి, కులతత్వ నిర్మూలనకు, దళితుల దాస్యబంధనాలను త్రెంచడానికి దోహదపడే కవితలు, రచనలు చేసిన వారు, కవిరాజు, జాషువా, డా॥ బోయి భీమన్న, డా॥ జ్ఞానానంద మొదలైనవారు. అదే కోవకు చెందినవారే మన ఏకాంబరం కవిగారు.

దళితులకు, సమాజములోని మిగతా వర్ణాలవారితో ఆర్థిక, సాంఘిక, రాజకీయ రంగాలలో సమానత్వము వచ్చినప్పుడే నిజమైన, నిండైన ప్రజాస్వామ్యము, సామ్యవాదము నెలకొంటుందని శ్రీ ఏకాంబరంగారి విశ్వాసం. ఈ ఆశయాల సఫలతకు, సాధనకు, జాతిని సంఘాన్ని చైతన్యవంతం చేయడానికి తన బీదతనాన్నికూడా లెక్కచేయకుండా ప్రతిరక్తపు బిందువును వెచ్చించి వ్రాసిన పద్యాలివి. దళితులను, పీడితులను, తాడితులను మేల్కొల్పడానికి రచనా వ్యాసంగం చేస్తున్న కవులు, రచయితలూ ఎందరోవున్నా, వారెవరికీ తీసిపోని కవితావాణిని వినిపిస్తున్న శ్రీ ఏకాంబరంగారు దళితజన హృదయాలలో సుస్థిర స్థానము సంపాదించుకు టారనటంలో అతిశయోక్తి లేదు.

శ్రీ ఏకాంబరంగారి తొలి [illegible] (గ్రంథం) ఆవిష్కరణ సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఆయనకు మున్ముందు అనేక సన్మానాలు జరగాలనీ ఆయన మరెన్నో రచనలు చేయాలని మనసారా కోరుకుంటున్నాను.



# పరిచయం

బొజ్జా తారకం

ప్రతి సాహిత్యానికీ ఒక రాజకీయ ప్రయోజనం ఉంటుంది-అది వైదిక యుగంలోకానీ, పౌరాణిక యుగంకాని, ప్రబంధ యుగంకాని, ఆధునిక యుగం కాని—

పాలన చేస్తున్న వ్యవస్థ ప్రయోజనాలు కాపాడడానికే సాహిత్యం మోసులెత్తింది. ఏదోఒక సిద్ధాంతాన్ని ప్రచారం చేయడానికే సాహిత్యం పాటుపడింది. సాహిత్యానికి ప్రచారం ఎంత అవసరమో వాల్మీకిని చూస్తే మనకు స్పష్టమవుతుంది. రామాయణం వ్రాసి లవకుశులచేత దాన్ని గానం చేయించి ప్రచారం చేయించాడు రామకథను ప్రచారం చేయడానికి లవకుశుల్ని ఉపయోగించాడు. వాల్మీకికి కూడా ప్రచారం కావలసివచ్చింది. ప్రతి సాహిత్యమూ ప్రచారం ద్వారానే జనంలోకి వెళ్తుంది.

వైదికధర్మ ప్రచారం కోసం భారతాన్ని తెలుగులో వ్రాస్తున్నాను అన్నాడు నన్నయ్య. నా గురించి వ్రాయి అని కలలో రామభద్రుడు కనిపించి చెప్తే భాగవతం వ్రాశాడు పోతన. ఇక ఇలా చెప్పుకుంటూవెళ్తే ఎన్నో అన్నీ అంతే. ఏదోఒక రాజకీయ ప్రయోజనం కోసమే సాహిత్యం పుట్టుకొచ్చింది. వర్ణాశ్రమధర్మాల్ని ప్రచారం చేయడం వాటిని కాపాడడం ఆనాటి రాజకీయ ప్రయోజనం. దానికోసమే రామాయణ భారతభాగవతాలు, అష్టాదశపురాణాలూను. వైదికధర్మ ప్రచారం నన్నయనాటి పాలకులకు అవసరం వచ్చింది కాబట్టి ఆ పని చేయించారు అతనిచేత. అన్నీ ఒక పద్ధతి ప్రకారమే జరిగాయి. దేవాలయాలు, హరికథ, పురాణ కాలక్షేపాలు అన్నీ ప్రచార సాధనాలే !

ఇక ఆధునిక కవిత్వంలోకి వచ్చినా అంతే వైదికధర్మ ప్రచారమో మరొకటో అమలిన శృంగారం చెప్పినా, ఛాయావాద మర్మవాద చెప్పినా అంతే. నాటి పాలక వ్యవస్థ ప్రయోజనాలు దెబ్బతినకుండా చేయడంకోసమే, వాటిని కాపాడడం కోసమే.

పాలక వర్గాల ప్రయోజనంకోసం సాహిత్యసృష్టి చేశారు కాబట్టే మొత్తం ఆయా కాలాలలో ప్రజాసాహిత్యం మిగలకుండా చేయడానికి ఎంతో కుట్ర జరిగింది నన్నయ భారతం నాటికిగాని పోతన భాగవతం నాటికిగాని అష్టదిగ్గజాల నాటికిగాని ప్రజాసాహిత్యం అనేది ఏదీ లేదని చెప్పలేము కదా! ప్రజాసాహిత్యమే లేకుంటే ప్రజలలో కవిత్వమే అనేది లేకుంటే హఠాత్తుగా నన్నయ రంగం మీదికి వచ్చి భారతం వ్రాయలేడు! ఏమీ లేకుండా మొట్టమొదటి సృష్టి నన్నయో నన్నెచోడుడో చేశాడంటే పిల్లవాడి పుట్టుకే పదహారేళ్ల కుర్రాడిలా పుట్టాడని చెప్పడమే అవుతుంది. అయితే ఆనాడు ప్రజాసాహిత్యానికి, పాలక సాహిత్యానికి ఎక్కడా పొత్తుకుదిరి ఉండదు. పాలకవర్గాల ప్రాపకంలో వారి సాహిత్యం అంతా గ్రంథస్థమయింది. తాళపత్రగ్రంధాలలో అయితేనేమి! ప్రజాకవుల సాహిత్యం ప్రజలలో మిగిలిపోయింది. ఆనోట ఆనోట పాడుకుంటూ ఉన్న పాటలే మనకు దక్కాయి. వాటిని ఏవో జానపద గేయాలని కొట్టి పారేస్తున్నారు. ఎన్నిగొప్పపాటలు ఎండిపోయాయో ఎ తకవిత్వం ఇంకి పోయిందో.

అలాగే సంగీతం కూడా. హఠాత్తుగా సంగీతంలోకి త్యాగయ్య స్వరశాస్త్ర పారంగతుడై ఉద్భవించలేదు. త్యాగయ్య లేదా శ్యామశాస్త్రి లేదా పురందరదాసు పుట్టిన నాటికి సంగీతం అంటూ ఏదీ లేదని కాదు. సంగీతమే లేకుంటే ప్రజలలో పాట అనేది లయతాళబద్ధంగా వాడుకలో లేకుండా ఉంటే త్యాగయ్య ఆ రాగాలలో, ఆ తాళాలలో కృతులు కూర్చి ఉండలేడు! త్యాగయ్యను ప్రాచుర్యంలోకి తీసుకురావలసిన అవసరం భక్తి తత్వాలలో ప్రజల మార్గం మళ్లించాల్సిన అవసరం ఆనాటి పాలకవర్గానికి ఉంది కాబట్టే త్యాగయ్య పైకి వచ్చాడు. ప్రజా సంగీతం మరుగున పడిపోయింది. ప్రజలనుంచి ఎంతగొప్ప సంగీతం వచ్చి ఉండేదో. మనం ఏమీ మిగుల్చు కోలేకపోయాం!



ప్రజల దంటూ ఏదీ రానీయకుండా అంతా ప్రభువులదే అని చెప్పడం కోసం పాలక వర్గాలు, కవులు గాయకుల్ని పోషించారు. మొదటినుంచీ ఇది జరుగుతూ వస్తున్నదే. మొదటినుంచీ సాహిత్యం రెండుగా చీలిపోయింది. ఒకటి ప్రజలది, మరొకటి ప్రభువులది దానితో చాల ముఖ్యమైన ప్రశ్న ఒకటి వచ్చింది రచయితల గురించి. మీరెవరు ? ప్రజల తరపునా? ప్రభువుల తరపునా ? అని. అందుకే మావో చాల బ్రహ్మాండమైన ప్రశ్న వేశాడు. కళాకారుల్లారా ! మీ రేవైపు? అని. ఈనాడు రచయితలు కళాకారులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పక తప్పదు. "మాకు రాజకీయాలు లేవని కొందరు రచయితలు బుకాయిస్తారు గాని అందరికీ రాజకీయాలు ఉన్నాయి. అందుకనే ఈనాడు వస్తున్న ప్రశ్న రచయితలారా ! మీ రేవైపు ? ప్రజల వైపునా ? ప్రభువుల వైపా ?" అని. మనం ప్రజలం కాబట్టి ప్రజల తరపు రచయితల్ని ఆహ్వానిస్తాం.

ఈ ప్రశ్న రావూరి ఏకాంబరంగారిని కూడా వేయాలి గదా? వేస్తే వచ్చే సమాధానం ప్రజలవైపు అని! ప్రజలంటే అందరూ ప్రజలేగా ! ఎవరి గురించి వ్రాసినా ప్రజల గురించి వ్రాసినట్టే అవుతుంది. కాబట్టి ప్రజలవైపు అంటే ఏ ప్రజలవైపు ? ప్రజలలో అన్యాయానికి దోపిడికి గురవుతున్న నూటికి తొంభై ఎనభై శాతం ప్రజ. ప్రజల్ని దోచుకుంటున్నవారు ప్రజ కాలేరు. ఈ విశ్లేషణలో రావూరి ఏకాంబరం మరీ అసలైన ప్రజలవైపు అంటే అన్నిరకాల దోపిడీలకు గురిఅవుతున్న దళితులవైపు. దళితుల పక్షాన నిలబడి వారిని చైతన్య పరచడానికి రచయితలు ముందుకు వస్తున్నారు. ఆ కృషి చేయడానికే ఏకాంబరంగారు ఈ పుస్తకం వ్రాశారు. ఆయన కవిత్వం గురించి నేను నా అభిప్రాయం చెప్పను. ఎందుకంటే మీరు ఎలాగూ దానిని చదువుతున్నారుకాబట్టి. చదివాక మనం చర్చించుకుందాం.

రావూరి ఏకాంబరంగారు ఏ కోవలోకి వస్తారు అనే దానికి ఈ పుస్తకంలో చాల స్పష్టమైన సమాధానం దొరుకుతుంది. 'కలము బట్టినాడ మేల్కొల్ప దళితులన్' అన్నాడు మొదట్లోనే.

రావూరి ఏకాంబరంగారిని పరిచయం చేయాలంటే కొంత నా చిన్నతనం రోజుల గురించి చెప్పుకోవలసి వస్తుంది.

1950-54 ప్రాంతాలలో నేను హైస్కూల్‌లో చదువుతూ ఉండేవాణ్ణి. ఆ రోజుల్లో అంతకుముందూ అమలాపురం తాలూకాలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు చాల పెద్దఎత్తున జరుగుతూ ఉండేవి. దళిత వర్గాల ప్రజలంతా అదో పెద్ద పండగలా చేసుకొనేవారు. పిల్లలు తల స్నానాలు, కొత్త బట్టలు, ఇళ్లు అలికి ముగ్గు పెట్టుకోవడాలు, రంగురంగు కాగితాల అలంకరణ జరుగుతూ ఉండేవి. రథాలు కట్టడం, రెండెడ్ల బళ్లను రంగు కాగితాలతో అలంకరించడం. అలా అలంకరించిన బండ్లపై అంబేద్కర్ ఫొటో పెట్టి ఊరేగించడం జరుగుతూ ఉండేది. చుట్టుపక్కల గ్రామాలనుంచి బండ్లు తీసుకురావడం, ఆ రకంగా బండ్లన్నీ వరసగా పెట్టి ఇరవై జతల బండ్లు, యాభై జతల బండ్లు అని ప్రధాన గ్రామాల మీదుగా ఊరేగింపు తీయడం జరుగుతూ ఉండేది. ఆ ఊరేగింపులో పిల్లలతోపాటు స్త్రీ పురుషులు పాల్గొనేవారు ఎంతో ఉత్సాహంగా. బాణాసంచా కాల్చడం, కర్రసాము, ఆటల పోటీలు, విన్యాసాలు, మేళతాళ ధ్వనులు, బ్యాండ్, పాటలు ఎన్నో... ఓ పెద్ద జనప్రవాహం "అంబేద్కర్‌కు జై" అని నిజంగానే దిక్కులు పిక్కటిల్లేలా జే జే నినాదాలు చేసుకుంటూ అయిదేసి ఆరేసి మైళ్లు కొన్ని వందలు వేల మందితో ఊరేగింపులు జరుగుతూ ఉండేవి అంత ఊరేగింపూ ఓ ముఖ్యమైన స్థలంలో ఆగేవి. ఆ సాయంత్రం అక్కడ ఓ బహిరంగ సభ. ఆ సభలో పాటలు, ఉపన్యాసాలు సభ ముగిశాక బుర్రకథ లేదా నాటక ప్రదర్శనల్లు. కొన్నిచోట్ల అయితే ఆ రాత్రంతా ఒక పెద్ద జాతరలా జరుగుతూ ఉండేది. అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పిల్లలకు, యువకులకూ కలిగే ఆనందోత్సాహం చెప్పడానికి వీల్లేదు. కుల వ్యవస్థ నిర్మూలనానికి అంటరానితనం పోగొట్టడానికి కావలసిన చైతన్యం ఆ సభల్లోనే ఆ కార్యక్రమంలోనే అందుకొనేవారు అంతా.

ఆ సభల్లో నేను పాటలు పాడుతూ ఉండేవాణ్ణి. ఆ రోజుల్లో అంబేద్కర్ జయంతి సభల్లో తప్పనిసరిగా ఓ పాటను పాడుతూ ఉండేవారు. ఒకోసారి ఊరేగింపు సాగుతూ ఉన్న సమయంలో కూడా ఆ పాటను పాడుతూ ఉండేవారు. అదే 'జై భేరిని కొట్టి ఉరుకుమురా! స్వాతంత్ర్య వీరా ధీరా! జై భీమ్ వీరా లెరా!" అనే పాట. మరో పాట కూడా పాడుతూ ఉండేవారు అది "డాక్టరో నీ నాయకత్వమె లోకమంతయు మేలు కొల్పెను! డాక్టరో అంబేద్కరో!". అనేది. ఈ రెండు



పాటలూ తప్పనిసరిగా నేను పాడేవాడిని. బహుశా ఆ పాటలు పాడని ఊరు అమలాపురం తాలూకాలో లేదంటే అతిశయోక్తి కాదేమో! ఆ పాటలు వ్రాసింది రాపూరి ఏకాంబరంగారు. పాటలు పాడేటపుడు ఆయన్ను నేను చూడలేదు. కాలేజి చదువు అయిపోయాక 1959 ప్రాంతాల హైదరాబాద్ వచ్చినపుడు ఆయన్ను చూశాను. బొజ్జా అప్పలస్వామిగారి అబ్బాయిని అని చెప్పిన తర్వాత ఆయన సంతోషానికి అంతు లేదు. అపరిమితమైన ఆనందంతో మీ నాన్న మీకు కాదు నాకు అసలైన నాన్న.. " అని మా నాన్నగారి గురించి ఆయన చెప్పిన మాటలు వింటే ఆయనకు మా నాన్నగారిపై ఎంత అభిమానం ఉండో అర్థమయింది అందుకనే "పూజించి మనసార బొజ్జా అప్పలస్వామి" అని వ్రాశాడాయన "మేల్కొల్పు దళితులన్" అనే శీర్షికలో. అప్పటినుంచి మేము ఎప్పుడు కలిసినా అదే ఆప్యాయత అదే సాన్నిహిత్యం. మా నాన్నగారి పట్ల అదే ఆదరణ, గౌరవభావం. మానాన్నగారిపట్ల ఆయనకు అంత అభిమానం ఎందుకు ఉండో నేను ఇక్కడ చెప్పడం బాగుండదు. మరో సందర్భంలో ఎక్కడైనా ఎప్పుడైనా చెబుతాను. ఇదీ రావూరి ఏకాంబరంగారితో నా పరిచయం ఇంతకంటే వారిని మరోలా నేను పరిచయం చేయ లేను.

ఆ అభిమానంతోనే నన్ను పరిచయం చేయ మన్నాడాయన. రావూరి ఏకాంబరంగారిని అందరూ 'డాక్టరో నీ నాయకత్వం' పాట రచయితగానే ఎరుగుదురు. మరో పాట మరో కవిత గురించి తెలియదు. ఆ పాట అయినా 'స్టాలినో నీ నాయకత్వమె' అనే కమ్యూనిస్టు పాటకు అనుకరణగా వ్రాశారని తర్వాత తెలిసినా ఆ పాట తీసుకొచ్చిన చైతన్యం కలుగజేసిన ప్రభావం తలుచుకొంటే ఆయనపట్ల గౌరవం ఏమాత్రమూ తగ్గలేదు. "మాలవాడని మాదిగోడని మారుపేరు చండాలుడాయని, ఆ మాలమాదిగ లేకమైతే కూలిపోదా కాలచక్రము" అని ఆ పాటలో ఆయన చేసిన హెచ్చరిక ఆయనను దళితుల పక్షాన కవిగా నిలబెట్టింది. అంతకు మించిన పరిచయం ఇంకేం కావాలి?

ఈ పుస్తకంలో ఆయన దాదాపు 46 శీర్షికలతో రచన చేశారు. ప్రధానంగా చెప్పాలంటే ఇది హిందూమతంపై దానిలో భాగమైన కులవ్యవస్థపై, దానికి ఆలంబనగా నిలిచిన భగవద్గీతపై ఒక దండయాత్ర. రచనపై సమీక్ష కాదు కాబట్టి ఈ పుస్తకంలోని అంశాల గురించి నేను ప్రస్తావించను. దేనిని తీసుకున్నా ఏదిచెబుతున్నా కులంపై ఆయన చేస్తున్న దాడి చప్పుళ్ళే దీని నిండా వినిపిస్తాయి...వినండి...

# ఆముఖం

—సురమౌళి

కావ్యాలకు ముందు ఉపోద్ఘాతాలు ప్రచురించే పద్ధతే నాకు నచ్చదు; ఎందుకంటే కవి తన కావ్యాన్ని అచ్చువేసుకోవడమే అతి కష్టసాధ్యమైన ఈ సమాజంలో, ఏదో కారణంవల్ల "పీటల"మీద కూర్చోగల సౌకర్యంపొందినవారు, వారి "సొంతసుత్తి"కోసం కాగితం, ముద్రణాది ఖర్చులను ఆ కవిమీద వెయ్యడం అక్రమం. అన్యాయమని నా కనిపిస్తుంది.

ఏకాంబరంగారు మిత్రులే కాదు ఆదరణీయులు. "నీవు దీనికి తప్పకుండా పీఠిక రాయాల"ని పట్టుపడితే మీర జాల గలనా?

మొదటి పద్యం నుంచి చివరి పద్యం దాకా, ఒక్కసారి కాదు అనేకసార్లు చదివాను. ఏ పద్యమూ, పద్యంలోని ఏచరణమూ కూడా కృతకంగా లేదు. అంటే కూచొని రాసి, రాసిన కాగితాలు చింపి, మళ్ళీ రాసి, మళ్ళీ చింపి ఈ రకంగా తయారుచేసినట్లు లేదు.

పెల్లుబికి వచ్చిన ఉప్పెనలా, కన్నీటిలా, దావానలంలా, లావావలె ఇలా ఉంది ఈయన కవిత్వ మంతా.

కన్నీరూ దావానలం ఒక్కచోట కుదరవనే వారితో వాదనకు దిగను.

**"అన్యాయాన్ని చూసి ఎరుపెక్కని కన్ను
దైన్యాన్ని చూసి చెమ్మ గిల్లదు"**

అనేది నా నిశ్చితాభిప్రాయం.

ఛాందసులకు, అంటే ఛందశ్శాస్త్రనిపుణులకు ఒకటి రౌద్రం-ఒకటి కరుణ రసాలు; ఒకటి విలన్‌కూ మరొకటి నాయకునికీ ఉండాల్సిన లక్షణాలుగా భిన్నంగా భాసించవచ్చుగాని, ఇవి ఒకేచోట, ఒకే పాత్రకు ఉండే ఉచిత లక్షణాలని నా దృఢవిశ్వాసం. అంతేకాదు ఒకటిలేకుండా మరొకటి ఉండటం అనేది మోసం, దగా, నాటకం, అంటే అన్యాయంపై తిరుగుబాటు చెయ్యలేని వాడు దీనుల గురించి కార్చే కన్నీరు మోసమని.

అన్యాయం పట్ల ఎరుపెక్కిన కండ్లూ-దైన్యాన్నిచూసి చెమ్మగిల్లే కండ్లూ-ఏకాంబరంగారి కున్నాయి. ఈ రెండు గుణాల ఉద్భృతిలోనుంచి పెల్లుబికిన కవితా ధారలివి.

ఇక చదవండి, చదివించండి, కొని చదవండి, కొనిపించి చదివించండి.

# ఏకాహమ్

అడుసుమిల్లి పూర్ణచంద్రరావు
ప్రధాన కార్యదర్శి, 'అభ్యుదయ'వేదిక

అయన అగ్గికవి, ఉద్దండకవి, ఉక్కుకవి. అయనే రావూరి ఏకాంబరం గారు.

శ్రీ రావూరి ఏకాంబరం గుండెలలో పిడుగు లున్నాయి, హృదయంలో జ్వలిస్తున్న లావాలున్నాయి, భావనలో పలుగులున్నాయి. పలుకుతున్న కవనంలో మహాప్రజ మూగ గొంతు లున్నాయి

నివురుగప్పిన మానవత ధ్వనించిన కవితను ఎన్నాళ్ళకెన్నాళ్ళకో ఈ చిన్న సంపుటిలో మనం జనం నేడు చూడగలుగుతున్నాము. ఇవి ఖండ కృతులు కావు, విస్ఫులింగాలు. ఇవి తేటమెతులు, ఆట వెలదులు కావు, అట్టడుగున అణగిమణగి వున్న అడోజగత్సహోదరుల వైప్లవ్య పాంచజన్యాలు, ఆయన కవితాత్మ ఛాందసులకు దండం, సహృదయులకు దండకం. దీనితో శ్రీ ఏకాంబరం ఆధునిక తెలుగుకవులలో అగ్రపీఠాన్ని అధిష్టించారు.

నలుబదేడు శీర్షికల ఈ సంకలనంలో కవిగారు చూడని చోటు లేదు. చవిచూడని వేదనలేదు. సృజియించని అంశంలేదు. పదపదంలో సామాజిక స్పృహ, సాంఘిక సంస్కరణ, హేతువాద ధృక్పథం కదం తొక్కుతుంటాయి.

డాక్టరు అంబేద్కరుకు అంతేవాసి అయిన శ్రీ ఏకాంబరం ఏకాగ్రత బహుదొడ్డది. చింతన చైతన్యవంతమైనది. భాష రాటుతేలిన నిప్పురవ్వ.

"కలము బట్టినాడ మేల్కొల్పదళితులన్" అని అయనే స్వయంగా చెప్పినట్టు ప్రతిపద్యంలోను శ్రీ ఏకాంబరం దరిద్రనారాయణులను హెచ్చరిస్తారు, ప్రబోధిస్తారు. తిరుగుబాటను ప్రవచిస్తారు. దాగుడుమూతలు దొంగాటకాలు లేని స్పష్టత ఆయనకు ఇష్టం. అదే ఈ సంపుటికి అందం.

అయిన ఏమేమి ఎలా వ్రాశారో ఎత్తిచూపుతూపోవడం మా అభిమతం కాదు. ఎందుకు వ్రాశారో తెలుసుకోవడానికి ఈ పుస్తకాన్ని కొని, వళ్లో దగ్గర వుంచుకొని చదవమని మాత్రమే చెప్పదలచుకున్నాను.

కవిగారికి, అయన చిత్తశుద్ధికి, అయన వాక్శుద్ధికి నా నమస్కారం.

# ఏకాంబర ప్రశస్తి

భూషి రామదాసు

పుట్టుకతో దిగంబరుడు
అందరిలాగే దళితుడు
పెరిగి పెద్దవాడైన తర్వాత కూడ
పట్టు పీతాంబరాలు కాకపోయినా
ఏకాంబరానికైనా నోచుకోని వస్త్ర హీనుడు
ధన హీనుడు, కుల హీనుడు.
పుట్టిన నాటినుండి చచ్చేవరకు
దిగంబరత్వమే దళితుడి వారసత్వం.
కాకూడదు దిగంబరులు దళితులు
ఏకాంబర ధారులైనా కావాలి కనీసం.
అదెప్పుడు ? ఈ కుష్ఠు వ్యవస్థ
భూస్థాపిత మైనప్పుడు
ఆర్థిక సమత్వం స్వేచ్ఛా సౌభ్రాతృత్వం
వెల్లివిరిసి నప్పుడు
మానవతా మమతలు తలెత్తిననాడు
వినండి ! జయభేరి మ్రోగించాడు
దిగ్దిగంతాలు దద్దరిల్లగా
అక్షరాస్త్రాలు సంధానిస్తూ
పరశురాముడై పరిప్లవిస్తూ
ఘటోత్కచుసిలా గర్జన చేస్తూ
ఏతెంచాడు ఏకాంబర వీరుడు.
అతన్ననుసరించండి !
పురోగమించండి ! !
నవ సమాజానికి పునాదులు వేయండి
సమ సమాజాన్ని సృష్టి చండి.

# కృతజ్ఞతాంజలి

రావూరి ఏకాంబరం

సీ॥ సారథ్యము వహించె జస్టీసు పున్నయ్య
దళిత సాహిత్యము ధన్యమయ్యె
అర్థించె సభికులన్ వర్ధంతి సభలోన
నన్ను సన్మానింప మిన్నగాను
స్థాపించె నాపేర సాహిత్య కమిటిని
నా స్థాయినే పెంచె న్యాయమూర్తి
అరుదైన మేధావి యండగా నిల్చిన
ఘనత నాకె దక్కె ధన్యుడేను

ఆ॥వె॥ మూలబడిన పులిని నిలబెట్టి నడిపించె
ఊతమయ్యె నాకు జాతినేత
నిమ్న భారతోర్వి ద్యుమణి శ్రీ పున్నయ్య
దళిత సాహితీ విధాత ! భీమ ! !

సీ॥ దళితుల బాధల తన బాధలుగ నెంచి
నిర్విరామమ్ముగ నిలిచి పోరు
భూపతి తిరుపతి భుజస్కంధములపైన
నా గ్రంథ ప్రచురణ సాగిపోయె
సతికిల బడిపోవు సాగదే ముద్రణ
జ్ఞానేశ్వరుడు లేక జానె దైన
నివురు గప్పిన నిప్పు నిండు కుండాతడు
సార్థక నాముడు సవ్యసాచి

ఆ॥వె॥ విస్మరించలేను బి రామదాసును
విస్మరించలేను పివి రావు
స్తవము జేతు సతము సభ్యుల నెల్లరన్
దళిత సాహితీ విధాత ! భీమ ! !

నా కవితా సంపుటి "అంబేద్కరో సమర సింహ"కు పరిచయం వ్రాసిన వారు శ్రీ బొజ్జా తారకంగారు. శ్రీ తారకం సునిశిత సంచలనాత్మక విమర్శకులు. హృదంతరాళను కదిలించే కవి. అంబేద్కరిజం, దళిత ఉద్యమాలపై అథారిటి. ఆయనకు నా కృతజ్ఞతలు.

నా సంపుటిపై తమ అమూల్యమైన అభిప్రాయం వ్రాసిన డాక్టర్ రామ్‌మనోహర్‌లోహియా శిష్యులు, చిత్తశుద్ధి ఉన్న విప్లవకారులు, కుల నిర్మూలనకు కంకణం కట్టుకున్న ధీశాలి అయిన శ్రీ జి. సురమౌళికి కృతజ్ఞతలు. ప్రఖ్యాత పాత్రికేయులు, హేతువాద సంఘం అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి పూర్ణచంద్రరావుకు కూడా నా కృతజ్ఞతలు.

# రావూరి ఏకాంబరం సాహితీ ప్రచురణ కమిటి

## సలహాదార్లు

| | |
|---|---|
| సర్వశ్రీ జస్టిస్ శ్రీ కె. పున్నయ్య, | జస్టిస్ శ్రీ కె. రామస్వామి, |
| బి. వి. రమణయ్య, | డా॥ టి. వి. నారాయణ, |
| బొజ్జా తారకం | జె. అమ్ములయ్య |
| కె. నాగయ్య | డా॥ ఎస్. మాధవరావు. |

అధ్యక్షుడు : శ్రీ భూషి రామదాసు

ఉపాధ్యక్షులు : శ్రీ ఎమ్. ప్రేమ్ కుమార్
శ్రీ పి. గురుగుంటి

కార్యదర్శి : శ్రీ పి. వి. రావు

సంయుక్త కార్యదర్శులు : శ్రీ గనుమల జ్ఞానేశ్వర్
శ్రీ ఎస్. రామకృష్ణ

కోశాధికారి : శ్రీ బి. హెచ్. తిరుపతి

## -: సభ్యులు :-

శ్రీయుతులు సిద్దాని నాగభూషణం, జి. కృష్ణమూర్తి, శీలా వీర్రాజు, ఎం.వి. సూర్యనారాయణమూర్తి, కె. భీమయ్య, ఇ. జాషువా, ఇ. ఆంజనేయులు, ఎస్. రాష్ట్రపాల్, పి. జె. ఆనంద్, ఎస్. ఎస్. కుమార్, ఇ. ధర్మారావు, కె. శ్యామసుందర రెడ్డి, ఎస్.ఎస్.ఆ . భూపతి, వి. సి. కేశవులు, ఎస్. వరుణ్ కుమార్, ఎం. టి. రావు, పి. యాదగిరి, రాజ్ కుమార్, కె. యాదగిరి, బి. యాదనారాయణ, జి. నరేందర్, పి.బి. సురేష్, ఎం. సత్యనారాయణమూర్తి పి. సత్యనారాయణ, వి. శ్రీనివాస్, ఎ. రామకృష్ణ, ఎస్. వెంకటరత్నం మాష్టర్జీ, బి. శ్రీనివాసరావు, రామచందర్, పి. జయరావు, ఎం. రామదాసు,.



కూర్చున్నవారు : శ్రీ కె. నాగయ్య, శ్రీ బి.హెచ్. తిరుపతి, జస్టిస్ శ్రీ కె. పున్నయ్య,
(ఎడమ నుంచి కుడికి) శ్రీ బి. రామదాసు, శ్రీ పి. వి. రావు, శ్రీ గనుమల జ్ఞానేశ్వర్.
నిల్చున్నవారు : శ్రీ ఎస్. రామకృష్ణ, శ్రీ నీరజాక్షరావు, శ్రీ ఎం. సత్యనారాయణమూర్తి,
శ్రీ ఎస్.ఎస్.ఆర్. భూపతి, శ్రీ ఎస్. వెంకటరత్నం, శ్రీ మాష్టార్జీ.

# అంకితం

సీ॥ గాంధిజీ స్రెహాలు ఘటికు లింకెందరో
పర్యటించిరి యాంధ్ర ధరణినాడు
హరిజనోద్ధరణకే యసలు పుట్టె నటంచు
కట్టుకథలు గాంధి చుట్టు బెరిగె
హక్కులదెచ్చిన డాక్టరంబేడ్కరు
అజలోన లేడాయె నాంధ్రలోన
ప్రముఖ దళితులెల్ల బాకాల నూదుచు
గాంధిజీ భజనలో గలిసిపోయె

ఆ॥వె॥ సాహసించినావు సాగిపోతివి ఢిల్లీ
సంతసించి బాబ సాదరముగ
వెంటవచ్చె నాంధ్ర వెలిగించె జ్యోతిని
అరదు హరి! ఆది యాంధ్ర జ్యోతి

సీ॥ ఘన చించినాడలో జన్మించినాడవు
కాకినాడ బెంచె ఘనునిజేసి
మెచ్చెను బ్రహ్మర్షి మెచ్చెనం బేడ్కరు
నాంధ్రోద్యమమునకు నాయువైతి
హరి గాంగధరుడును భార్య సత్యావతి
వైద్య శిఖామణుల్ వాసికెక్కె
ధీ విశాలుర జంట దేశానికే పంట
నీ స్వప్న ఫలితాల నిండు జంట


ఆ॥వె॥ జనని గంగమాంబ జనకుండు గురవయ్య
ధన్యులైరి నిన్నుగన్న కతన
ధన్య మంకితమ్ము ధన్యుడ నేనైతి
వందనాలు నీకు నందనారు!

సీ॥ పంపితి ముందుగా భార్యను బసికందు
తలవాల్చె నొంగోలు దాటి పోయె
మదరాసు వీడితి మరిదినమ్మున నీవు
కబళించె నొంగోలు కక్షగట్టి
దిగ్రమింగి నీచీకు దేవి మాణిక్యాంబ
కొమరుని బంగరు కొండజేసె
నీ బహిఃప్రాణము నీ పేరు నిలబెట్టె
నిన్ను మరచిపోయె నిమ్నజాతి

ఆ॥వె॥ నిమ్నజాతి సమర నిస్వార్థ సారథీ!!
దళితజాతి ద్యుమణి! త్యాగమూర్తి!
నీకు నంకితమ్ము నిస్వార్థ గ్రంథమ్ము
అందు కొమ్మిదె హరిశ్చంద్ర మాన్య!

అన్నా!
[illegible]





కృతిభర్త
శ్రీ నందనార్ హరి



కృతికర్త

శ్రీ రాపూరి పీతాంబరం

# ఇందులో....


| క్ర. సం. | | పుట |
|---|---|---|
| 1. | ప్రభుత్రయము | 1 |
| 2. | రాముజీప్రభో | 1 |
| 3. | మేల్కొల్పు దళితులన్ | 2 |
| 4. | దిక్సూచి | 3-9 |
| 5. | కులాంతర వివాహములు | 10 |
| 6. | పుణ్యభూమి | 11 |
| 7. | పాడిగట్టినారు | 12-14 |
| 8. | కొంగు బంగారము | 15-16 |
| 9. | గోమాంస భక్షణ | 17 |
| 9ఎ. | క్రైస్తవము | 17 |
| 10. | జాషువా మత్తేభము | 18 |
| 11. | భీమన్న మామూలు | 18 |
| 12. | స్మారక సభలు | 19 |
| 13. | ప్రజాస్వామ్యము | 20-22 |
| 14 | వ్యాసాదులు | 22-25 |
| 15. | దళిత మేధావులు | 26-28 |
| 16. | గాంధీ చిత్రము | 29 |
| 17. | పెండ్లి మంత్రాలు | 30 |
| 18. | దేవాలయములు | 31-33 |
| 19. | భగవద్గీత | 33-42 |
| 20. | అరసం - విరసం | 42-43 |
| 21. | అంబేద్కరీయులు | 44-45 |
| 22. | హైందవ సంస్కృతి | 45-46 |
| 23. | మత కలహాలు | 47-48 |
| 24. | దళితుల ప్రతినిధులు | 48-49 |

| | | | |
|---|---|---|---|
| 25 | రిజర్వేషన్లు | ... | 50-53 |
| 26. | దళిత ఉద్యోగుల ప్రతిభ | ... | 54 |
| 27. | పీడని పీడ | ... | 55 |
| 28. | తేడా | ... | 56-57 |
| 29. | పెద్ద దగా | ... | 58 |
| 30. | ఏకాత్మతా యజ్ఞము | ... | 59 |
| 31. | ప్రాచీన సంస్కృతి | ... | 60 |
| 32. | మూఢ విశ్వాసాలు | ... | 61-62 |
| 33. | అజ్ఞానులు | ... | 63 |
| 34. | లంచగొండితనము | ... | 64 |
| 35. | శల్య సారథ్యము | ... | 65-67 |
| 36. | ఖలు స్వామ్యము | ... | 68 |
| 37. | మతము - మత్తుమందు | ... | 68-69 |
| 38. | పీఠపూజ | ... | 70 |
| 39. | బాబుజీ | ... | 71-72 |
| 40. | సంజీవయ్య | ... | 72 |
| 41. | నందనార్ హరిశ్చంద్రుడు | ... | 73-74 |
| 42. | ప్రవక్తల తీరు | ... | 75 |
| 43. | రుద్రభూమి | ... | 76 |
| 44. | మరాట్వాడా విశ్వవిద్యాలయము | ... | 77 |
| 45. | తోడు దొంగలు | ... | 78 |
| 46. | కుల మదోన్మాదము | ... | 79-80 |




## 1

## ప్రభుత్రయము

తే॥గీ॥ ఉర్విడాక్టరంబేద్కరు ఉక్కుపిడుగు
ఆంధ్రదేశాన కవిరాజు అగ్గిపిడుగు
దక్షిణాదిని పెరియరుద్దండ పిడుగు
భావ విప్లవ సామ్రాజ్య ప్రభుత్రయమ్ము

కం॥ ఏనాడేడ్చెను ధర్మం
ఓనాడది లేదటంచు నేడ్వగనేలన్ ?
ఈనాడే డ్చెపునాదులు
ఈనాడే సమ సమాజ మేర్పడు చుండెన్

## 2

## రామంజీప్రభో !

ఉ॥ ఒక్కొకరాయిపేర్చుకొని యూహలకందని మేడగట్టినా
వక్కజ మొప్ప దిద్దితివి యందము చందములందుమీదనీ
ప్రుక్కెడు మాలమాదిగల సుందర మందిర మందునుంచి నీ
వొక్కడె సౌఖ్యడోలికల నూపితివారల రాముజీప్రభో !

ఉ॥ ఒక్కొక రక్తబిందువుచె నొక్కొక యోధుగ్రమమ్ముజేసితే
నిక్కవమోడ్చిపోసితివి నెత్తురు మొత్తము నేకధారగా
దక్కెను నస్థిపంజరము తక్కువకానియశమ్ము భార్యగా
ప్రక్కను బంటుగా నిలుతు ప్రాణసమానుడ రాముజీప్రభో !

## 3

# మేల్కొల్పు దళితులన్

సీ॥ తండ్రి శ్రీమలిపెద్ది దశరథరామయ్య
చారుమతీమాత స్మరణజేసి
పూజించి మనసార బొజ్జ అప్పలస్వామి
మంత్రి సుబ్బారావు మదిని దలచి
పెద్దమ్మ చుక్కమ్మ ఒదిన సౌభాగ్యము
నన్నమునెయ్యను నాత్మదలచి
కన్నమ్మ గంగమ్మ కన్నయ్య అంజయ్య
బావ చిన్నబ్బాయి భక్తి దలచి

ఆ॥వె॥ వరశతావధాని గురువర్య శేషాద్రి
కుసుమ ధర్మన కవి గొలిచి భక్తి
కలము బట్టినాద మేల్కొల్ప దళితులన్
సమ సమాజనేత ! భీమరాయ ! !



## 4

# ఉక్కుప్రాచి

శా॥ అజ్ఞానమ్మును బారద్రోలె భవదీయాదర్శ సిద్ధాంతముల్
విజ్ఞానమ్మును వారబోసెను భవద్విజ్ఞాన విన్యాసముల్
ప్రాజ్ఞుల్ బ్రహ్మరథమ్ముబట్టిరి గదా ! ప్రజ్ఞాధురీణాగ్రణీ !
విజ్ఞానేశ్వర, నీసమానులెవరోయ్ ! భీమ్రాయ అంబేడ్కరో !

సీ॥ ఎన్నియుగాలుగ నెంతరోదించిరో
దిక్కుదెసయు లేని దీనజాతి
ఎన్నిశతాబ్దాలు యెంతగాకుమిలిరో
నిలువనీడయెలేక నిమ్నజాతి
ఎన్నిశతాబ్దాలు కన్నీరుగార్చిరో
నీయాసర కొరకు నిమ్నజాతి
ఎన్నివందలయేండ్లు యెదురుతెన్నులజూచె
నీరణభేరికై నిమ్నజాతి

ఆ॥వె॥ పుట్టినావు తుదకు గట్టినాడవు గోరి
గొంతు నులిమి కుటిల కుల పిశాచి
నాందిపలికినావు నవ సమాజమునకు
సమసమాజనేత ! భీమరాయ !

సీ॥ ముడిచెను దోకల మూఢవిశ్వాసాలు
నీ హేతువాదాలు మోహరింప
మోకరిల్లెనునీకు దుష్కుల సంస్కృతి
నీమహోద్గ్రంధాలు నిగ్గదీయ
వేదాది గ్రంధాలు వెలవెలబోయెను
నీ బృహద్గ్రంధాలు నిగిడి తన్న
ఆవజీవాల్ క్రుంగె నస్పృశ్యతకు నాడు
నీ సాహసాలకు నిలువలేక

తే॥గీ॥ నీ మహోజ్వల నిరుపమ నిర్విరామ
సర్వతోముఖ విప్లవ సమర జ్వాల
సమతకు పునాది వేసెను భీమరాయ !
భావవిప్లవ సామ్రాజ్య సార్వభౌమ ! !

ఆ॥వె॥ నిగ్గుదేలి నాడ వగ్ని పరీక్షల
బ్రహ్మరథము బట్టె భారతోర్వి
సూత్రధారి వైతి నూత్న ధర్మాలకు
సమ సమాజనేత ! భీమరాయ !

ఆ॥వె॥ దేశభక్తుడెవడో దేశద్రోహియెవడో
గత చరిత్ర దవ్వి కథలజెప్పి
దేశపాలకులకు దిక్సూచి వైనావు
సమ సమాజనేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ గాంధిజీయు జిన్న ఘన పూజ లందంగ
నీసడించినావు దోసమంచు
వీరపూజ నాడు విభజించె దేశమున్
పీడితజన నేత ! భీమరాయ ! !

సీ॥ ఆబాల్యమాదిగ నష్టకష్టాల్పడి
సాధించిపెట్టిన జన్మహక్కు
ప్రాణాలకుదెగించి పర్వతాల్ డీకొని
సాధించిపెట్టిన జాతిహక్కు
గోముఖవ్యాఘ్రాల కుట్రల ఛేదించి
సాధించి పెట్టిన జాతిముక్తి
దండోరవేయించి ఖండించి వేదాల
నావిష్కరించిన యమరనీతి



ఆ॥వె ఎండమావులయ్యె నెందుకు కొరగాక
గారడీలుజేయు గాంధి వలన
మూసివేసె గాంధి ముక్తిపథమ్మును
సమసమాజనేత ! భీమరాయ !

ఆ॥వె॥ అగ్ని భోజినాడు నందల మెక్కంగ
గక్కినాడు గాంధ యక్కసెల్ల
పచ్చి చుప్పనాతి పంచములన్నచో
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ సిద్ధాంత స్రష్టగ నద్వితీయుడ వీవు
అభినవ సిద్ధార్థ ! అభినుతింతు
జాతి నిర్మాతగ ఖ్యాతికెక్కితివీవు
అభినవ సిద్ధార్థ అభినుతింతు
దీన మానవకోటి దిక్సూచివైనావు
అభినవ సిద్ధార్థ ! అభినుతింతు
కారణజన్ముడా ! కరుణాపయోనిధీ !
అభినవ సిద్ధార్థ ! అభినుతింతు !

తే॥గీ॥ మార్గదాత కశోకుడు వారసుండు
వారసుడు లేక తరములు దొర్లిపోయె
చరిత్ర ప్రసవించె నిన్మహా వారసునిగ
బౌద్ధధర్మాస నాధిప ! ప్రగతి సీల ! ! శీల

సీ॥ పోయెను బుద్ధుడు పోయెనశోకుడు
పరహస్తగతమయ్యె బౌద్ధమతము
శంకరాచార్యుడు శంఖంబు పూరించె
ఘోరదురంతాలు జరిగిపోయె
అణగారిపోయిన హైందవ సర్పము
కసిదీర బుసగొట్టి కాటువేసె
బలియయ్యె బౌద్ధము బలియయ్యె ఘనసృష్టి
పరదేశములకేగె బౌద్ధమతము

ఆ॥వె॥ పుట్టినాడవీవు పునరుద్ధరించితి
బౌద్ధధర్మఖనిని శుద్ధిజేసి
తిరిగి భారతోర్వి పరవళ్ళు ద్రొక్కెరా
నవ్యబౌద్ధధర్మ కావ్య శిల్పి ! !

సీ॥ హైందవ సంస్కృతి కాయు నస్పృశ్యత
కలుష వ్యవస్థకు కంచుకోట
హైందవేయుని వ్యాధి హైందవేతరులకు
సోకి దళితజాతి తొక్కిపేసె
మరువడ స్పృశ్యతన్ మరణించువరకును
జాతిహిందువు పెద్ధ ఘాతకుండు
హైందవేయుడెవడు నస్పృశ్యతనువీడి
బ్రతుకలేడయ గుండెపగిలి చచ్చు

ఆ॥వె॥ దళితుడన్నవాడు తలయెత్తి బ్రతుకంగ
కత్తి దూయవలెను కట్టినడుము
అంతుజూడవలెను హైందవ సంస్కృతిన్
సాహసాలరేడ ! సామ్యవాది !

సీ॥ పీడిత జననేత ! పీడితజాతుల
వేగుచుక్కవునీవు వెలుగువీవు
అభినవ సిద్ధార్థ క్షుభిత మానవకోటి
మార్గదాతవు నీవు మార్గమీవు
మానవతావాది ! మనుస్మృతిదగ్ధము
దళిత భారతజాతి మేలుకొలిపె
పరిశోధకాగ్రణీ ! చరిత్రవిహీనుల
చరిత్ర సృష్టించిన సారధీవు



తె॥వె॥ సర్వతోముఖ విజ్ఞాన చరితు డీవు-
శిలకుప్రాణాల బోసిన శిల్పివీవు
నిత్యనూతనసృష్టికి నూతమీవు
భావ విప్లవ సామ్రాజ్య సార్వభౌమ !

సీ॥ గాంధీ మహోద్యమ గంగా ప్రవాహమున్
ఘర్జించి ఢీకొన్న ఘనత నీది
హిందూ భయంకర ఛాందసోన్మాదులన్
ఛాలెంజి చేసిన సరుకునీది
వేదాది గ్రంధాల విష వలయాలను
ఛేదించివేసిన చేవనీది
పసలేని సాంఘిక భావ విప్లవముల
తూర్పార బట్టిన స్ఫూర్తినీది

తె॥వె॥ పుట్టకీటుల లేపినదీట్ట వీవు
పూర్ణ సమతకు నాధార భూతుడీవు
ఘన పునర్వికాసోద్యమ క్రాంతి వీవు
సామ్యవాది! అంబేద్కరో సమరసింహ ! !

సీ॥ అన్ని గండాలను నధిగమించితి వీవు
ఆత్మ విశ్వాసమే ఆయుధముగ
విష పద్మవ్యూహాల నుసిజేసి నాడవు
ఆత్మాభిమానమే అయుధముగ
గద్దించి హక్కులన్ సాధించినాడవు
అసమాన విజ్ఞాన మా యుధముగ
సాగరాల్ లంఘించి సాధించినాడవు
వజ్ర సంకల్పమే వాహనముగ

ఆ॥వె॥ దాచలేదు కులము దంగలేదెప్పుడు
సడలలేదు నీదు సాహసాలు
వి శ్రమించనట్టి విజయసారథి వీవు
సాహసాలరేడ ! సమరసింహ ! !

తే॥గీ॥ మార్గదాతగ బుద్ధుడు చరితకెక్కె
మార్గదాత కశోకుడు వారసుండు
వారసాగ్రణి కేకైక వారసుడవు
బౌద్ధ ధర్మాసనాధిప ! ప్రగతిశీల !

సీ॥ పెడచెవి బెట్టిరి పెద్దలు నీమాట
కడగండ్ల పాలయ్యె గన్నభూమి
పెడచెవి బెట్టిరి పెద్దలు నీమాట
దాడుల పాలయ్యె దళితజాతి
పెడచెవి బెట్టిరి పెద్దలు నీమాట
జాతిసమైక్యము చచ్చిపోయె
పెడచెవి బెట్టిరి పెద్దలు నీమాట
సరిహద్దు రాజ్యాల జోరు హెచ్చె

గుండె ఆ॥వె॥ గుండికాయలేని యిండియా పెద్దలు
పాడుపెట్టినారు భా:తోర్వి
నీ నిజాయితీకి నిలబడలేరయ్యె
పీడిత జననేత ! భీమరాయ !

సీ॥ గాంధేయులున్నారు కలరు రాయిష్టులు
దళిత జాతుల యందు దండి గాను
జయప్రకాశీయులు లోహియా శిష్యులు
కలరు దళితులందు కొల్లలుగను
మార్క్సిష్టు లున్నారు మవొయిష్టు లున్నారు
దళిత జాతుల య:దు దండిగాను
అగ్ర కులజు లందు నంబేడ్కరీయుడు
ఒక్కడైన గలడె యెక్కడైన



ఆ॥వె॥ వందచెప్పుగాక హిందూకులోన్మాది
తలనువంచలేడు దళితుముందు
కుక్కబుద్ధిపోదు యెక్కడకేగిన
పీడితజననేత ! భీమరాయ ! !

తే॥గీ॥ చావ నంచు హిందువునిగ శపథమూని
బోధిసత్త్వుని యొడిలోన బూదియైతి
కఠిన శపథమీడేర్చిన ఘనుడవీవు
విశ్వకళ్యాణదాయకా ! భీమరాయ ! !

తే॥గీ॥ ఒక్కపిలుపున లక్షలు ఒక్కమారె
బోధిసత్త్వుని కౌగిట బద్ధులైరి
జరుగలే దిట్టి దేమత చరితలోన
విశ్వకళ్యాణదాయకా ! భీమరాయ ! !

ఆ॥వె॥ వేప చిగురుచేదు వేప పుల్లయు చేదు
అన్ని వ్యాధుల కిది యౌషధమ్ము
చేదునిజములేర ఛేదించు కుట్రలన్
పీడితజననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ చేదుచుండనీవు చేదునిజాలను
దేశద్రోహి యనిరి ద్వేషి యనిరి
కడకు నీ నిజాలె కనువిప్పగలిగించె
పీడితజననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ పార్లమెంటు లోని ప్రజ్ఞా ధురీణులు
నీదువాదములకు నిలువలేక
లిల్లిపుట్టులైరి గలివరువీవైతి
సమసమాజనేత ! భీమరాయ ! !

## 5

# కులాంతర వివాహములు

సీ॥ కులముకులముమధ్య కోరిపెండిలి సేయ
ననలుకులమెపుడొ మాసు లెత్తు
శాస్త్రోధికారము సాక్షాత్కరించును
నున్నతాశయముల నూడ్చివేయు
వల్లించు ధర్మాల వల్లించు మనసులన్
ప్రల్లదించు తిరిగి కుల పిశాచి
ప్రేమాయణమ్ములు కామాయణమ్ములు
కలగల్సిపోవును గాలిలోన

ఆ॥వె॥ కూల్చలేవుకులము కోటి భూకంపాలు
మూఢనమ్మకాల ముద్దుబిడ్డ
దారకమ్ముకులము ధర్మశాస్త్రాలకు
పీడితజననేత ! భీమరాయ ! !

సీ॥ బ్రాహ్మణులు నయము బారులు దీరుదు
రస్పృశ్యులను బెండ్లియాడగాను
కత్తులదూయును కదము కులజులెల్ల
రస్పృశ్యులను బెండ్లియాడుటన్న
వేలాది చిల్లర కులములవారెల్ల
వర్ణసాంకర్యమున్ జేరనీరు
మాలలు మాదిగల్ మడిగట్టుకొందురు
అంతర్వివాహాల గొంతు నులుము

ఆ॥వె॥ చీదరించుకొనుచు స్త్రీయవ్యవస్థను
ద్విజులుకొంత మారిధ్వజమునెత్త
కనుల తెరవరేల కదగొట్టు కులజులు
పీడితజననేత ! భీమరాయ ! !



## 6

# పుణ్యభూమి

సీ॥ నిమ్నోన్నతాలను నిష్ఠగా పోషించు
కులసర్పమే లెదు కలుష ధరణి
అస్పృశ్యతను బెంచి యందల మెక్కించి
భక్తితో పూజించి ఫణుల ధరణి
చచ్చిన మగనితో సాధ్విని చితిపైన
కాల్చి చంపెడు నట్టి కలుష ధరణి
నీ చాలె నీతులై ద్రోహాలే దొరలుగ
పాలించ బడునట్టి పాడునేల

ఆ॥వె॥ మాన భంగములకు మన్వంతరాలుగ
పేరు మోసినట్టి భారతోర్వి
పుణ్యభూమియంచు బూర లూదగ నేల
పీడిత జననేత ! భీమరాయ ! !

డై 7

# పాడిగట్టినారు

సీ॥ సృష్టించి కులమును దుష్ట మేధావులు
నస్పృశ్యతను రుద్ది విషముబోసి
భారతజాతిని బహుకులాలుగ జీల్చి
యంతస్తులుగ బేర్చి యహముబెంచి
కర్మ పునర్జన్మ కలుష సిద్ధాంతాల
భావదాస్యమునకు బదునువెట్టి
ఆలయాల్ నిర్మించి యందు బూజారులై
భూవేవులై సదా పూజలంది

ఆ॥వె॥ కట్టుకథలయందు గలబోసి కులమును
పుణ్యగాథలందు బూరలాది
పాడిగట్టినారు భారత జాతికి
పీడితజననేత ! భీమరాయ !!

సీ॥ ఉద్భవించె కులము యురిదీసె జాతిని
జాతి స్వాతంత్ర్యము చచ్చిపోయె
ఉద్భవించె కులము యూడ్చి పెట్టుక పోయె
సాంఘిక న్యాయము సాంతముగను
ఉద్భవించెకులము ఊడ్చి పెట్టుక పోయె
సర్వసమానత సాంతముగను
ఉద్భవించి కులము యుర్వి నస్పృశ్యతన్
సృష్టించి పెంచెను ఛేవదేల్చె



ఆ॥వె॥ జీనసుద్భవించె ద్వేషించె ద్వేషమున్
బుద్ధుడుద్భవించి యుద్ధరించె
నరా లుడిగి కులము యుసిగొల్పె ద్వేషాల
సమసమాజనేత ! భీమరాయ !!

సీ॥ పీడలేదు కులము వెంబడించుచు నుండు
పీడగా హిందువున్ నీడవోలె
మటుమాయ మైనను నెటదాగు కొన్నను
వెదకి పట్టిచ్చును వెధవ కులము
వీడిపోవు సిరులు వీడు దారిద్ర్యము
వీడిపోదు కులము వెధవ లంకె
ఆలుబిడ్డలు వీడు నఃదరు విడనాడు
విడిచి బ్రతుకలేదు వెంటబడును

ఆ॥వె॥ కులము వీడిపోదు కోలు కొనదు జాతి
భారతోర్వి దీర్ఘ పాండు రోగి
మందులేని వ్యాధి మరణమ్ము ఖాయమ్ము
పీడిత జననేత భీమరాయ !

సీ॥ సృష్టించి కులమును సృష్టించి కులవృత్తి
కలిపివేసెను రెండు చీలకుండ
ఆలిమగలవోలె కులమును కులవృత్తి
కలసి మెలసి సాగు చీలకుండ
వీడిపోదు కులము వీడదు కులవృత్తి
సంక్రమించును వారసత్వముగను
ఏ దేశ మేగిన నెందుగాలిడినను
తరలి వచ్చును రెండు తరుముకొంచు

ఆ॥వె॥ ఈవిషవలయమ్ము హిందూసమాజమున్
జావగార్చివేసె జంపె ప్రతిభ
పనులు దొరకవాయె పస్తులు మస్త్రాయె
సమసమాజనేత ! భీమరాయ ! !

సీ॥ తిరుగుబాటునుఁజేసె చార్వాకు లానాడు
కుల పిశాచమ్మును గూల్చివేయ
కారాడి బుద్ధుడు పోరాడి గెలిచెను
కులపిశాచి తిరిగి కోలుకొనెను
ముస్లిము క్రైస్తవ మతము లేతెంచెను
కులదుష్ప్ర భావాల పాలబడెను
ఊడల వెగగొట్టు ఉద్యమాల్ నడిపితి
చెక్కుచెదరలేదు దుష్కులమ్ము

ఆ॥వె॥ పాలు బోసిపెంచు పాదు సాహిత్యము
మూఢనమ్మకాలు ముదిరిపోవ
తెగిన యూడలన్ని జిగురింప సాగెను
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ ఎంతయణచు కొన్న నేదో విధమ్మగ
బయటపెట్టి కులము పట్టియిచ్చు
పట్టి యివ్వకున్న పొట్ట పగిలిచచ్చు
పీడితజననేత ! భీమరాయ !

ఆ॥వె॥ పేరులోన నింటిపేరులోన కులము
ఊరు పేరులోన నుబుకు కులము
వెలసె పేరులన్ని కులగోత్రముల నుండి
పీడితజకనేత ! భీమరాయ ! !



8

# కొంగుబంగారము

సీ॥ బంగారు గనిగడ్డ కొంగుబంగారము
అంటరాని తనము హైందవులకు
కట్టుబానిసలను సృష్టించి పెట్టును
అంటరాని తనము హైందవులకు
ఆంతస్తు బెంచును నహమును బెంచును
అంటరాని తనము హైందవులకు
బాధలన్ దళితుల బలిచేయు కొందరా
అంటరాని తనము హైందవులకు

ఆ॥వె॥ దళితజాతి దోచి దండిగా లాభాల
న్యగకులజుల మేపు నప్పనముగ
అంటరాని తనము హైందవేయులపంట
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ ముప్పువచ్చినపుడు ముందుంచి దళితుని
జాతిహిందువుండు జారుకొనును
మేలుపొందముందు నిలుచుండు విద్రోహి
పీడితజననేత ! భీమరాయ ! !

సీ॥ స్పర్శ నిషేధంచి యస్పృశ్యులను జేసె
ధర్మ శాస్త్రమ్ములు దళిత ప్రజల
విద్య నిషేధించి వింత పశులజేసె
ధర్మ శాస్త్రమ్ములు దళిత ప్రజల
ఆస్తి నిషేధించి యరి పేదలం జేసె
ధర్మ శాస్త్రమ్ములు దళిత ప్రజల
ప్రజ్ఞ నిషేధించి బానిసలను జేసె
ధర్మ శాస్త్రమ్ములు దళిత ప్రజల

ఆ॥వె॥ కాల దోషములను కాల్దన్ని యీ నాటి
శాసనాల నోరు మూసి వేసి
కాటువేయు చుండె దుష్ట నిషేధాలు
పీడితజననేత ! భీమరాయ ! !

సీ॥ అంటరాని తనమె యసలు కారణముగ
రాజ్యాంగ మొసగెను రక్షణలను
తర తరాలుగ కడు దూరమ్ముగా నుంచె
నన్ని కులమ్ములు నిమ్న జాతి
అణు యుగమ్మున కూడ ఫణివోలె బుసకొట్టు
అంటరాని తనము కంటగించి
మార్మోగె నుద్యమాల్ మార్పేమి రాలేదు
రామానుజాదులు రాలిపోయె

ఆ॥వె॥ హక్కుల కొరకిప్పుడన్ని కులమ్ములు
అంటరాని కులము నందుజేర
చట్టము సవరింప సాష్టాంగ పడుచుండె
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ చచ్చి బ్రతికినావు చట్టము జేయంగ
అంటరాని తనము నంతు దేల్చ
"అంటు" చావదాయె హతమయ్యె చట్టాలు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ దెబ్బతిననివాడు దొబ్బకు తినువాడు
అగ్ర కులజుడు తప్ప నొరుడుగాడు
బడుగుజాతి ప్రజకు వాయింపులే దక్క
పీడిత జననేత ! భీమరాయ ! !



## 9

# గోమాంస భక్షణ

సీ॥ బ్రాహ్మణుల్ గోమాంస భక్షకు లంచును
ఋగ్వేద మొక పక్క నుగ్గడించు
యాజ్ఞవల్క్యమహర్షి యసలెత్త దేముద్ద
చెలపెయ్య మాంసము కలుపులేక
గోమాంస భక్షణ కొరకె యజ్ఞమ్ములన్
సృష్టించె బ్రాహ్మణుల్ వాస్తవముగ
గోమాంస భక్షణ గోదానములకెల్ల
మూల కారణముగ ముద్రపడెను

ఆ॥వె॥ బోధిసత్వుపైన పోటీగ బ్రాహ్మణుల్
మాంస భక్షణమును మానివేసి
మాంస భక్షకులని మామాల వెలివేసె
రంకుజేయు కుంక బొంకు భీమ !

# 9 (ఎ) క్రైస్తవము

సీ॥ దూరమ్ముగా నెట్టె దుష్ట హిందూజాతి
కౌగలించుకొనెను క్రైస్తవమ్ము
ఆజ్ఞానులనుజేసె హైందవేయులు మమ్ము
చేసె విజ్ఞానులన్ క్రైస్తవమ్ము
రామాలయాదులన్ రానీరు దరిజేర
గుర్తించె గురులుగ క్రైస్తవమ్ము
అస్పృశ్యులనుజేసె హైందవేయులు మమ్ము
కనులకద్దు కొనెను క్రైస్తవమ్ము

ఆ॥వె॥ స్వార్థమంటగట్టి సాధించుటే తప్ప
స్వార్థము విడనాడి సత్యమరచి
ఆదరించరేల హైందవుల్ దళితులన్
సమసమాజనేత ! భీమరాయ ! !

## 13

# ప్రజాస్వామ్యము

సీ॥ భారతావని ప్రజాస్వామ్యము బ్రతుకదు
కుల మతోన్మాదము గొంతు నులుమ
వర్ధిల్ల దిట ప్రజా స్వామ్యపు వెలిగిత్త
భూస్వామ్య భూతమ్ము బుడ్డగొట్టు
ఎండమావుల తంతు యిట ప్రజా స్వామ్యము
మత మదోన్మాదులు వాత బెట్టు
ఇట ప్రజా స్వామ్యము బీటలు వారును
మూఢ విశ్వాసాలు దాడి చేయ

తే॥గీ॥ గుప్త ధన పిశాచి లంచగొండి తనము
విశ్వరూపము దాల్చెను విషము జల్లె
శవ సమానమాయెను ప్రజాస్వామ్య జనని
నవ్య భారత రాజ్యాంగ కావ్యశిల్పి !

ఆ॥వె॥ పదవి యున్నవాడు పచ్చి రౌడిగ మారి
కోట్లు గూడగట్టి కుమ్మరింప
మునిగి తేలుచుండె మన ప్రజా స్వామ్యము
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ ఉగ్రహించి నీతి యురికంబ మెక్కెను
గండుబిల్లి దూకి గద్దెనెక్క
వధ్య శిలగ మారె వర ప్రజా స్వామ్యమ్ము
పీడిత జననేత ! భీమరాయ ! !



ఆ॥వె॥ ప్రజలె ప్రభువులంచు ప్రజలను నుబ్బించి
పదవి చిక్కగానే బలిసి పోయి
పశులమాడ్కి ప్రజల బడితి బాజాపట్టు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ హద్దు మీరిపోవ నధికార దాహము
అదుపు దప్పిపోవు నక్రమాలు
గాడి తప్పిపోవు ఘన ప్రజా స్వామ్యమ్ము
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ గాంధిజీ "గాలియే" కాంగ్రెసు నెగ్గించె
రెండు దశాబ్దాలు దండు కొనెను
ఇందిరా గాలియే ఇందిరా కాంగ్రెసు
నెగ్గించి పగ్గాలు లాగుకొనెను
యంజియార్ గాలియే అన్నాడియంకేను
ఎక్కించె గద్దెను ఎదురులేక
ఎంట్యారు గాలియే యిందిరా కాంగ్రెసున్
యెత్తి కుదేసెను యేలుచుండె

ఆ॥వె॥ "గాలి" స్వామికమ్మె గతశతాబ్దాలుగ
నేలె భారతోర్వి నెదురులేక
పచ్చి భూటకమ్ము మన ప్రజా స్వామ్యమ్ము
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ గద్దెక్కె జవ్హారు ప్రథమ ప్రధానిగ
దిగడయ్యె మృత్యువు దింపు వరకు
గద్దెక్కె నిందిర గగనమయ్యెను దింప
మోరార్జి చరణుల మోజు తీరె
ఇందిరమ్మ తిరిగి యందల మెక్కెను
సంజయ గాంధీకె స్వారినేర్పె
స్వారిలో సంజయ స్వర్గానికే పోయె
రాజీవునే యువరాజు జేసె

ఆ॥వె॥ కన్నుదెరచె ప్రజలు గగ్గోలు పుట్టెను
వంశపాలనమ్ము వలదటంచు
మధ్య మేనకమ్మ మద్దెల దరువాయె
బెదదవచ్చి పడెను భీమరాయ ! !

ఆ॥వె॥ కొడుకు చచ్చిపోయె కుడిభుజమే పోయె
గడుసు దనముపోయె జడిసిపోయె
అసలు యిందిరమ్మ ఆనాడె పోయెరా
పీడిత జననేత ! భీమరాయ్య ! !

## 14

# వ్యాసాదులు

ఆ॥వె॥ బాస కాళిదాస వ్యాస వాల్మీకులు
మూసలోన బోసి ముంచె జాతి
మూసపగుల గొట్ట మున్నూరు మూసలా
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ వ్యాస వాల్మీకులు దుష్టద్వయమ్మురా
భారత జాతిని కొంతవేసె
దుష్ట మేధావులై దుర్వ్యవస్థను రుద్ది
భారత జాతిని పాతిపెట్టె
బ్రాహ్మణాధిక్యమున్ బ్రాహ్మణోద్ధరణమున్
బోషించు గ్రంథాల వ్రాసివేసె
బ్రాహ్మణు లిర్వురు ప్రగతి విద్రోహులు
మాల లనిన వాని మూర్ఖునాల్కగోతు



తే॥ మానసిక బానిసలజేసె మారకుండ
బ్రాహ్మణేతర కులముల బాడుచేసె
సుస్థిరముజేసె బ్రాహ్మణ భుక్తి ముక్తి
భీమరాయ ! అంబేడ్కరో సమరసింహ ! !

సీ॥ బ్రాహ్మణ కవితలు పైపై మెరుంగులు
పచ్చిమోసాలకు పదునువెట్టు
బ్రాహ్మణ కవితలు పైన పటారము
లోన లొటారము లొసుగు లుండు
బ్రాహ్మణ కవితలు పాము చావగనీవు
బడితె విరగనీవు పసను జంపు
బ్రాహ్మణ కవితలు మాయలు మంత్రాలు
సూటిగా సత్యమున్ చాట లేవు

ఆ॥వె॥ బారతోర్వినేలె బ్రాహ్మణ కవితలు
తరతరాలుగాను తిరుగులేక
మార్పులేక పోయె క్రూర వ్యవస్థను
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ బ్రాహ్మణేతర కవుల్ పచ్చి పిరికి మంద
బాపన కవునకు బానిసీంద్రు
కుల వ్యవస్థను మెచ్చు కుటిల వ్యాసాదులన్
గగన సీమలకెత్తు గబ్బుమంద
అస్పృశ్యుడా కపి ఆకాశమున కెత్తు
దుష్ట వశిష్టుని ధూర్తఋషిని
శూద్రుడు ఆ కపి ! మరచి శంభుకవధన్
రామ రాజ్యమ్మును ప్రస్తుతించు

తే॥ దమ్ము లుండవు పిరికి దాడిచేయ
కుటిల గ్రంథాల గుట్టును రట్టుచేయ
ప్రతిభ వమ్మాయె కీర్తి కండూతి ముందు
భావ విప్లవ సామ్రాజ్య సార్వభౌమ ! !

సీ॥ సృష్టి కర్తితుడై స్రష్ట కర్తితుడై
బ్రతుక నేర్చినవాడు బ్రాహ్మణుండు
కర్మ కర్తితుడై జన్మ కర్తితుడై
బ్రతుక నేర్చినవాడు బ్రాహ్మణుండు
పాపాల పుణ్యాల పరిధి కర్తితుడై
బ్రతుక నేర్చినవాడు బ్రాహ్మణుండు
శిక్ష కర్తితుడై కక్ష కర్తితుడై
బ్రతుకనేర్చిన వాడు బ్రాహ్మణుండు

తే॥గీ॥ మాయ మర్మాల నిరికించి మతము బెంచి
వ్రాసుకున్నాడు గ్రంథాల వందలాది
బ్రతుకుచున్నాడు పూజ్యుడై బ్రాహ్మణుండు
వేద మర్మజ్ఞ భీమాయ ! ప్రేమమూర్తి ! !

ఆ॥వె॥ రాష్ట్రపతి స్పృశించె బ్రాహ్మణ పాదాల
భృగు మహర్షి తన్నె విష్ణుమూర్తి
నాడు నేడుకూడ నాయకుల్ బ్రాహ్మణుల్
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ యాచకుండు గాని యధికారిగానిండు
జార చోరుడైన చవటయైన
భూసురుండు బొందు భూరి గౌరవములు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ విద్యలన్ని బొంది వేదకాలము నుండి
భారతోర్వి నేలె బ్రాహ్మణుండు
విద్యలేని జనము వింతపశుల జేసె
పీడిత జననేత ! భీమరాయ ! !



లేని దేవుళ్ళను ఉన్నట్టు చిత్రించి
మతగ్రంథములు వ్రాసె మత్తు జల్లి
అన్య కులజులను బనిముట్టుగా మార్చి
గంగిరెద్దుల జేసి గంత గట్టి
శోడష కర్మల శోడష దానాల
శాస్త్రబద్ధముచేసి చౌకబారు
భుక్తి మార్గాలలో బొట్ట బోసుకొనుచు
హిందూ సమాజము నేలు ద్విజులు

॥వె॥ హేతువాద దృష్టి బ్రతుకుచు బ్రాహ్మణుల్
బ్రాహ్మణేతరులను భ్రమల ముంచి
యేలుచుండె ద్విజులు హిందూ సమాజమున్
పీడిత జననేత ! భీమరాయ ! !

## 15

# దళిత మేధావులు

సీ॥ దళిత మేధావులు కలమెత్తి గళమెత్తి
ధ్వజ మెత్తవలె జాతి ప్రగతి కొరకు
దళిత మేధావులు దాసోహములు మాని
శిగబట్టి హక్కులను నూకవలయు
దళిత మేధావులు దండకమ్ములు మాని
దళితుల గాధల తవ్వవలెను
దళిత మేధావులు దాస్యభాష్యాల్ మాని
సూటిగా సత్యమున్ చాటవలెను

ఆ॥వె॥ స్వ పర దుష్టశక్తి సందోహము నెదిర్చి
సృష్టి శూన్యమందు చేసినావు
దమ్ములేనివారె దళిత మేధావులు
పీడిత జననేత ! భీమ రాయ ! !

సీ॥ దళిత మేధావులు దద్దమ్మలైనారు
వందిమాగదులైరి వాంపులైరి
దళిత మేధావులు దాసానుదాసులై
బట్రాజులైనారు బంటులైరి
దళిత మేధావులు దండగ సరుకైరి
దళితుల తెగనమ్ము త్రాష్టులైరి
దళిత మేధావులు ధర విభీషణులైరి
సుగ్రీవులైనారు శుంఠలైరి



తే॥గీ॥ నీవు పెట్టిన భిక్షకు నిజము తండ్రి
కుక్కమూతి పిందెలు కాచె నక్కటకట
నిన్నుమరపించు దళితుండు నేటి కిఁక
పుట్టలేదయ్య ! భీమయ్య ! పూజనీయ ! !

సీ॥ దళిత మేధావులు దర్శించి వెంకన్న
నసలు నీ సృష్టికే యసరుబెట్టె
దళిత మేధావులు ధరియించి జంద్యాల
నసలు నీ సృష్టికే యసరుబెట్టె
దళిత మేధావుల దౌర్భాగ్య నటనల
నసలు నీ సృష్టికే యసరు బెట్టె
దళిత మేధావులు కులమును దాయుచు
నసలు నీ సృష్టికే యసరు బెట్టె

ఆ॥వె॥ దళిత జాతికేల దండగ పూజలు
కోరి తెచ్చుకొనుట కుల వ్యవస్థ
తిరిగి పూర్వ స్థితికి మరలుట ఖాయము
పీడిత జననేత ! భీమ రాయ ! !

సీ॥ ఒక్క దళిత నేత ఒగ్గలేదు పదవి
మాన భంగమ్ములు మారుమ్రోగ
ఒక్క దళిత మంత్రి దిగలేదు గద్దెను
దళితుల వాడలన్ దగులబెట్ట
దళిత కవి యెవండు గళమెత్త డాయెనే
గజరాతు ఘోరాలు గుండె పిండ
దళిత మానవకోటి యులకదే పలకదే
జాతి హిందువు యూచకోత కోయ

ఆ॥వె॥ అగ్ని గోళమయ్యె ఆసేతు హిమగిరి
దగ్ధ మగుచునుండ దళితజాతి
స్పందనమ్ము లేని జాతి చచ్చుట మేలు
పీడిత జననేత ! భీమ రాయ ! !

సీ॥ దళిత మేధావులు కులమెత్తు కొలువుకై
మరికెత్తరు కులము మరుక్షణాన
దళిత మేధావులు కులమెత్తు పదవికై
మరికెత్తరు కులము మరుక్షణాన
అగ్ర కులజులు మెచ్చ పరువెత్తు తిరుపతి
గుండు గొట్టించును గొప్పచెప్ప
కమ్మల మంచును కాపుల మంచును
గొల్లల మంచును సొల్లుకక్క

ఆ॥వె॥ ఎంత దాచుకొన్న కంతల గొట్టుచు
ఉబికివచ్చు కులపు గబ్బు కంపు
దాచుకొన్న కులము దాగదు దాస్యము
పీడిత జననేత ! భీమరాయ ! !



## 16

# గాంధీ చిత్రము

॥ హిందూ కులోన్మాది గాంధీ నియంతను
నే కాకివై ధిక్కరించినావు
పూనాలో గాంధికి బోసితి ప్రాణాల
కాల్చి చంపెను గాడ్సె ఢిల్లిలోన
నిమ్నజాతి సమస్య నీరు గార్చంగను
నిలబెట్టి గాంధీని దులిపినావు
ఆంగ్ల సామ్రాజ్యమున్ హడల గొట్టిన గాంధి
గడగడ లాడించ గల్గినావు

॥గీ॥ గాంధి చిత్రము తీసిన గార్ధభమ్ము
నిన్ను మరచెను భారత చరిత మరచె
వీర సింహుల మరచిన చిత్రమిద్ది
భీమ రాయ ! అంబేద్కరో ! సమరసింహ ! ! !

## పెండ్లి మంత్రాలు

సీ॥ బ్రాహ్మణుల్ చదువు వైవాహిక శ్లోకాలు
బ్రాహ్మణ నైచ్యమున్ బట్టి యిచ్చు
భూసురుల్ వల్లించు బూతు శ్లోకాలలో
వధువు ప్రథమ భర్త బ్రాహ్మణుండు
విప్రులు వల్లించు పెండ్లి మంత్రాలలో
ప్రథమ గర్భాదాత బ్రాహ్మణుండు
విప్రులు వల్లించు పెండ్లి శ్లోకాలలో
వరుడు కన్యాదాత తార్పగాండ్రుడు

తే॥గీ॥ ఇట్టి వైవాహికాలకై పట్టు బట్టి
పెద్ద మేధావు లేమియు బుద్ధిలేక
గంగ పాల్జేయు బిడ్డల గౌరవమ్ము
భావ విప్లవ సామ్రాజ్య సార్వభౌమ !





## దేవాలయములు

సీ॥ ఆలయమ్ము గజని నేల మట్టము చేయ
సోమనాధు డెచట సొమ్మసిల్లె ?
బంగారు నగలను దొంగ లెత్తుకపోయె
సింహాచ లేసేమి చేయగలిగె ?
దర్శించు భక్తులు దారిలో హతమైరి
వడ్డి కాసులవాడు అడ్డు పడడె ?
రథ చక్రముల క్రింద హతులయ్యె భక్తులు
పూరీ జగన్నాధు పూజలేల ?

ఆ॥వె॥ అర్థ రహితమైన వ్యర్థ వ్యాఖ్యానాల
కట్టిపెట్టి మనిషి కనుల దెరచి
మట్టు పెట్ట వలెను మట్టి బొమ్మల పూజ
పీడిత జననేత ! భీమ రాయ ! !

సీ॥ నిమ్నోన్నతాలను నిష్టగా బోషించు
ద్వేషాలయమ్ములు దేవళములు
అజ్ఞానమును బెంచు విజ్ఞానమును జంపు
అజ్ఞాన కేంద్రాలు ఆలయాలు
మత మౌఢ్యమును బెంచు చైతన్యమును చంపు
తిమిర కేంద్రమ్ములు దేవళములు
అక్రమాలను బెంచు సక్రమాలను జంపు
అక్రమ కేంద్రాలు ఆలయములు

తే॥ పచ్చి వ్యభిచార శిల్పాలు రెచ్చగొట్ట
దొంగ శృంగార క్రీడలు పొంగులెత్త
బలిసి పోయెను నాలయాల్ ప్రజల బీల్చి
భావ విప్లవ సామ్రాజ్య సార్వభౌమ !

సీ॥ పవలింపు సేవలు వ్యభిచార శిక్షణల్
దేవాలయమ్ముల ధ్యేయమయ్యె
ఫల పత్ర పుష్పాల పరముగా దోపిడీల్
దేవాలయమ్ముల ధ్యేయమయ్యె
నరబలుల్ మృగబలుల్ ధర్మాల దారుణాల్
దేవాలయమ్ముల ధ్యేయమయ్యె
పూజార్ల పెత్తనాల్ పూజార్ల పోషణల్
దేవాలయమ్ముల ధ్యేయమయ్యె

పీల్చి పిప్పిచేసి పిచ్చి హిందూజాతి
గార్ధబాల జేసి కనులగప్పె
బలిసిపోవు చుండె స్వార్థాలయమ్ములు
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ కుల వ్యవస్థను బెంచ కుటిలత బోషింప
దేవాలయమ్ములు తిష్టవేసె
అస్పృశ్యతను బెంచ నంతస్తులను బెంచ
దేవాలయమ్ములు తిష్ట వేసె
మూఢ విశ్వాసాల మోపుగా బోషింప
దేవాలయమ్ములు తిష్ట వేసె
మొక్కుబడుల పేర బక్క జీవుల జంప
దేవాలయమ్ములు తిష్టవేసె



ఆ॥వె॥ ఉన్న గుడులుచాలు ఉన్మాదులను జేయ
క్రొత్త గుడు లికేల కొంపదీయ
వెలయ వలయు మస్తు విద్యాలయమ్ములు
పీడిత జననేత ! భీమ రాయ ! !

ఆ॥వె॥ మొక్కు బడుల వలన డొక్కలు నిండవు
రెక్క లాడ వలెను డొక్కలాడ
అప్పు చప్పు పెరుగు నయ్యప్ప దర్శింప
పీడిత జననేత ! భీమరాయ

## 19

## భగవద్గీత

సీ॥ బౌద్ధధర్మవ్యవస్థ బలము పుంజుకొనుచు
నాసేతు హిమగిరి నాక్రమింప
ఆర్యకుల వ్యవస్థ కవసాన దశ వచ్చె
కూల పునాదులు పాలిపోయె
ద్వైతాది సిద్ధాంత త్రయ మారిపోయెను
ధర్మ పీఠమ్ములు దద్దరిల్లె
కర్మ పునర్జన్మ ఘోర సిద్ధాంతాలు
కాల దోషము బట్టి కంపు గొట్టె

ఆ॥వె॥ గెంతు కొనుచు వచ్చి గీతాది గ్రంథాలు
కూలిపోవు చున్న కుల వ్యవస్థ
యుద్ధరించె తిరిగి బౌద్ధము బలియయ్యె
సమ సమాజ నేత ! భీమరాయ ! !

సీ॥ ఆది దేవుడంచు వ్యభిచారి కృష్ణుని
గగన సీమలకెత్తె కలుష గీత
క్రూర వర్ణ వ్యవస్థ వర్ధిల్ల శ్రీకృష్ణు
డవతారముల దాల్చె ననెను గీత
కర్మ పునర్జన్మ స్వర్లోక నరకాల
సృష్టించి-కులముతో చేర్చె గీత
వర్ణ సాంకర్యమే ధర్మాతి క్రమణంచు
వర్జింప వలెనని వాగె గీత

ఆ॥వె॥ ఇన్ని లొసుగులున్న నీ భగవద్గీత
నెత్తిపైన నెక్కి నృత్య మాడె
నృత్యమాడి జాతి మృత్యోన్ముఖము జేసె
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ అగ్రకులోన్నతి కాయువు పోసెను
ద్విజ భగవద్గీత ద్వేషగీతి
కలుష వ్యవస్థకు కంచుకోటగ నిల్చె
కుల భగవద్గీత కలుష గీత
విష బీజముల జల్లి విష నాగులను బెంచి
విష భగవద్గీత విప్పె పడగ
యజ్ఞాది కర్మలు ద్విజులను బోషింప
క్షుద్ర భగవద్గీత ముద్రవేసె

తే॥గీ॥ నీతి నియమాల నెల్లను నెట్టివైచి
హేతువాదమున్ గోతిలో పాతిపెట్టి
హెచ్చుతగ్గుల నిర్మించె శాశ్వతముగ
సామ్యవాది ! అంబేడ్కరో ! సమరసింహ !



బ్రాహ్మణ జాతికి బ్రహ్మరథముబట్టె
తక్కిన కులజుల తొక్కివైచె
కర్మసిద్ధాంతపు కర్కశత్వమునుండి
ద్విజులను పూర్తిగా వేరుపరచి
క్షత్రియ కులజుల ఖడ్గదాసుల జేసి
వైశ్యుల జేతికి త్రాసు నొసగి
శూద్రులన్ స్త్రీలను శుద్ధ మొద్దులజేసి
కట్టుబానిసలుగ గట్టివైచి

వె॥ దళితజాతినెల్ల వెలివేసి బలిజేసి
గీత మోసగించె జాతినెల్ల
బాకు దూయుటెపుడొ బ్రాహ్మణేతర జాతి
సమయుటెపుడొ గీత ! భీమరాయ ! !

---

కర్మ షట్కపు సృష్టి కల్లయౌ జీవాత్మ
కర్మ పునర్జన్మ కనులు దెరచె
భక్తి షట్కము లేనిపరమాత్మ సృష్టించి
సృష్ట్యధిపతి జేసి చేవ డేల్చె
అజ్ఞాన షట్కము విజ్ఞాన ధ్వంసిని
అద్వైత సిద్ధాంత మంట గట్టె
షట్కషట్త్రయమ్ము శాఖ్వర్షి సృష్టిని
భూస్థాపితము జేసె బుసలు గొట్టె

॥ కాళ్ల కనులు వచ్చి కర్మసిద్ధాంతము
కాలకూట విషము చిలకరించి
వన్నెచిన్నెలద్దె వర్ణ వ్యవస్థకు
సమ సమాజనేత ! భీమ రాయ ! !

శాఖ్యర్షి సంఘాన సతమ బొందె
వర్ణవ్యవస్థలో బహిష్కృతుల్ దళితులు
శాఖ్యర్షి సంఘాన సమత బొందె
వర్ణ వ్యవస్థలో వంచితుల్ బహుజనుల్
శాఖ్యర్షి సంఘాన సమతబొందె

తే॥గీ॥ గంగవెఱ్ఱులు పుట్టెను గంతులిడెను
నూత్న సమతను చూడంగ మతిచలించి
సమరభేరిని మ్రోయించె బ్రాహ్మణుండు
భీమరాయ ! అంబేద్కరో !! సమరసింహ !!!

సీ॥ బుద్ధుడు ధ్వజమెత్త వైదికమతముపై
కూకటివేళ్లతో క్రుంగిపోయె
మత మౌఢ్యములు పోయె గత కాల స్మృతులయ్యె
యజ్ఞాదికర్మలు అంతరించె
వేదాలు కొడిగట్టి భేదాలు పోయెను
స్వాగతమ్ము పలికె స్వర్ణయుగము
కుట్రపన్ని వటులు క్షుద్ర భగవద్గీత
వ్రాసి బుకాయించి వక్రగతుల

ఆ॥వె॥ నిగ్రహించె బౌద్ధ ధర్మ ప్రవాహమున్
వన్నె చిన్నెలద్ది వసను బోయ
వైదికమ్ము తిరిగి పంజాను విప్పెను
వేద ధర్మజ్ఞాని ! భీమరాయ !!



సంగ్రామ రంగాన సోగు బట్టు ?
గీతను ధ్యానింప ప్రాప్తించు స్వర్గము
పచ్చి యబద్ధము ప్రాపగాండ
గీతార్థ శ్రవణాన ప్రాప్తించు స్వర్గము
పచ్చి యబద్ధము ప్రాపగాండ
గీతనుపఠియింప ప్రాప్తించు తీర్థాలు
పచ్చి యబద్ధము ప్రాపగాండ

ఆ॥వె॥ భ్రమల పాలుజేసి ప్రజలను నమ్మించి
మంద మతుల జేసి మత్తు జల్లి
గీత కంటగట్టె గీతా మహత్మ్యము
పీడిత జననేత ! భీమరాయ !!

సీ॥ గీతా ప్రబోధము గోతులు త్రవ్వును
మహిమలు చిట్కాలు మారుమ్రోగ
గీతా ప్రబోధమ్ము కేరింత లాడును
మనిషి బోల్తాగొట్టు మాయ జేసి
గీతా ప్రబోధము రోత పుట్టించును
సోత్కర్ష మొత్తము సోది గోల
కుహనా మహత్మ్యముల్ కొల్లలు సృష్టించి
పశు సమానులజేసె ప్రజల నెల్ల

ఆ॥వె॥ గీత నుద్ధరింప గీతలో చిట్కాలు
బౌద్ధ ధర్మ ప్రగతి భస్మమయ్యె
మత్తుమందు నెగ్గె హేతువాదము తగ్గె
సమ సమాజనేత ! భీమరాయ !!

సీ॥ వర్ణవ్యవస్థలో బానిసల్ శూద్రులు
శాఖ్యర్షి సంఘాన సమత బొందె
వర్ణ వ్యవస్థలో వంచితుల్ మహిళలు
శాఖ్యర్షి సంఘాన సతమ బొందె
వర్ణవ్యవస్థలో బహిష్కృతుల్ దళితులు
శాఖ్యర్షి సంఘాన సమత బొందె
వర్ణ వ్యవస్థలో వంచితుల్ బహుజనుల్
శాఖ్యర్షి సంఘాన సమతబొందె

తే॥గీ॥ గంగవెఱ్ఱులు పుట్టెను గంతులిడెను
నూత్న సమతను చూడంగ మతిచలించి
సమరభేరిని మ్రోయించె బ్రాహ్మణుండు
భీమరాయ ! అంబేద్కరో ! ! సమరసింహ ! ! !

సీ॥ బుద్ధుడు ధ్వజమెత్త వైదికమతముపై
కూకటివేళ్లతో క్రుంగిపోయె
మత మౌఢ్యములు పోయె గత కాల స్మృతులయ్యె
యజ్ఞాదికర్మలు అంతరించె
వేదాలు కొడిగట్టి భేదాలు పోయెను
స్వాగతమ్ము పలికె స్వర్ణయుగము
కుట్రపన్ని వటులు క్షుద్ర భగవద్గీత
వ్రాసి బుకాయించి వక్రగతుల

ఆ॥వె॥ నిగ్రహించె బౌద్ధ ధర్మ ప్రవాహమున్
వన్నె చిన్నెలద్ది వసను బోయ
వైదికమ్ము తిరిగి పంజాను విప్పెను
వేద ధర్మజ్ఞాని ! భీమరాయ ! !



సీ॥ కృష్ణార్జునుల మధ్య గీతాప్రబోధమ్ము
సంగ్రామ రంగాన సాగుటెట్లు ?
గీతను ధ్యానింప ప్రాప్తించు స్వర్గము
పచ్చి యబద్ధము ప్రాపగాండ
గీతార్థ శ్రవణాన ప్రాప్తించు స్వర్గము
పచ్చి యబద్ధము ప్రాపగాండ
గీతనుపఠియింప ప్రాప్తించు తీర్థాలు
పచ్చి యబద్ధము ప్రాపగాండ

ఆ॥వె॥ భ్రమల పాలుజేసి ప్రజలను నమ్మించి
మంద మతుల జేసి మత్తు జల్లి
గీత కంటగట్టె గీతా మహత్మ్యము
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ గీతా ప్రబోధము గోతులుత్రవ్వును
మహిమలు చిట్కాలు మారుమ్రోగ
గీతా ప్రబోధమ్ము కేరింత లాడును
మనిషి బోల్తాగొట్టు మాయ జేసి
గీతా ప్రబోధము రోత పుట్టించును
సోత్కర్ష మొత్తము సోది గోల
కుహనా మహత్మ్యముల్ కొల్లలు సృష్టించి
పశు సమానులజేసె ప్రజల నెల్ల

ఆ॥వె॥ గీత నుద్ధరింప గీతలో చిట్కాలు
బౌద్ధ ధర్మప్రగతి భస్మమయ్యె
మత్తుమందు నెగ్గె హేతువాదము తగ్గె
సమ సమాజనేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ కనపడునది మిథ్య కనపడనిది తథ్య
మంచువాగి గీత మంచు గప్పె
భ్రమల వలన జనము బాగుపడుట కల్ల
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ విశ్వ సాహిత్యము విష సాహితిగ మారు
విష భగవద్గీత విస్తరిల్ల
విశ్వ సోదర ప్రేమ విష ప్రాయమై పోవు
విష భగవద్గీత స్పర్శ వలన
విశ్వ మానవకోటి పశుతుల్యమై పోవు
విష భగవద్గీత స్పర్శ వలన
విశ్వ జనినత విచ్ఛేదమైపోవు
విష్య భగవద్గీత విస్తరిల్ల

ఆ॥వె॥ విష వ్యవస్థ బెంచు విష భగవద్గీత
విశ్వ ప్రేమ పాల వేరు పురుగు
మంచి పెంచలేని మారణశక్తిరా
సమ సమాజనేత ! భీమరాయ ! !

క॥ పాతకు రెక్కలు వచ్చును
కూతలు వెట్టును కులములు వాతలు బెట్టున్
జాతి సమైక్యము జచ్చును
గీతా పారాయణమ్ము కీడుర భీమా !

క॥ నేతలు ఘాతకు లౌదురు
నీతి నిజాయితి హతమగు నీచము లేలున్
హతమగు సత్యము సమతయు
గీతా పారాయణమ్ము కీడుర భీమా !



క॥ జాతక శాస్త్రి లేలును
భూత గృహంబులు వెలయును పూజలుహెచ్చున్
నూతన జ్ఞానము చచ్చును
గీతా పారాయణమ్ము కీడుర భీమా !

క॥ మత కలహమ్ములు పెరుగును
మత మౌఢ్యము జడలు విప్పు మతులను మార్చున్
హతమగు సోదరభావము
గీతాపారాయణమ్ము కీడుర భీమా !

క॥ గౌతమ బుద్ధుడు వచ్చెను
చతికిలబడె వైదికమ్ము సాష్టాంగపడెన్
నూతన దుందుభి మ్రోగెను
నూతన జాత్యుద్భవించె నూతన భీమా ! !

సీ॥ తలయెత్తె బుద్ధుడు తలనెత్తె ధర్మము
వర్ణ పిశాచమ్ము వాల్చె తలను
అష్టాంగమార్గము లందల మెక్కెను
మాంత్రికుల్ తాంత్రికుల్ మాయమైరి
హేతువాదము లేచి జాతిని లేపెను
మూఢ విశ్వాసాలు ముండమాసె
ఈశ్వరోపాసనల్ నిర్వీర్యమై పోయె
ఆవిష్కృతంబయ్యె సమర నీతి

ఆ॥వె॥ వర్ణయుగము పోయి స్వర్ణయుగము వచ్చె
పరవసించిపోయె ఖార తోర్వి
దళిత జాతి పిల్చె దర్జాగ గాలిని
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ హేతువాదమునకు నెసరు బెట్టంగను
కుటిల పురాణాలు పుట్టె నసలు
బౌద్ధ వ్యవస్థను పాతిపెట్టంగను
కుటిల పురాణాలు పుట్టె నసలు
కుల కాల సర్పాల విలయాల బోషింప
కుటిల పురాణాలు పుట్టె నసలు
మూఢ విశ్వాసాల మోపుగా బోషింప
కుటిల పురాణాలు పుట్టె నసలు

తే॥గీ॥ పుణ్య గ్రంథాలు గానివి పూజ లంది
పిచ్చి హిందూసమాజమున్ పీల్చి చీల్చి
యేలుచుండెను గారడీ లెన్నొ జేసి
వేద ధర్మజ్ఞాని భీమరాయ ! !

తే॥గీ॥ నాల్గు పాదాల ధర్మము వలదు వలదు
నాల్గు వర్ణాల ధర్మాలు నడచె నాడు
నాల్గు పాదాల ధర్మము పెల్లగించి
సమ సమాజము ! రావలె భీమరాయ ! !

తే॥గీ॥ పాదమనగను వర్ణమే వాదమేల
ధ ర్మమనగ వర్ణాశ్రమ ధర్మమౌను
నాల్గు వర్ణాల ధర్మమున్ బెల్లగించి
సమ సమాజము రావలె భీమరాయ !

కం॥ చదవకు భగవద్గీతను
చదివిన సద సద్వివేక జ్ఞానము చచ్చున్
చదివెను భారతదేశము
పదిలముగా కులవ్యవస్థ పాతుకపోయెన్



కం॥ మంచికి నూకలు జెల్లును
వంచకి ఘాతికి కులమది వర్ధిల్లినచో
వంచకు తల నీవెప్పుడు
పంచకు జేర్చకు కులమును ప్రాణము తీయున్

కం॥ భారత రామాయణములు
ఘోరాలకు పుట్టినిండ్లు గోతుల త్రవ్వన్
మారదు హిందూ సంఘము
భారత రామాయణములు ప్రాణము బోయున్

కం॥ కులమే భగవద్గీతకు
బలమును కలిమియు ఘనతయు ప్రాణము పసయున్
కులమే గీతా ధర్మము
కులమే గీతా వ్యసనము కువలయ నేతా !

కం॥ నమ్మకు భగవద్గీతను
నమ్మెను దేశమ్ము చెడెను నాడును నేడున్
కొమ్ములు తిరిగిన పెద్దలు
కుమ్మక్కై గీతతోడ కూల్చెను జాతిన్

కం॥ దండుగ వేద పురాణాల్
దండగ వేధాధ్యయనము దండగ యజ్ఞాల్
దండగ భగవద్గీతయు
పండిత సత్కారములును దండగ భీమా ।

కం॥ దండగ దేవాలయములు
దండగ దండిగ పూజలు దండగ దండల్
దండగ మత సాహిత్యము
దండగ వ్రతములు నోములు దండగ భీమా !

కం॥ దండగ తిరుపతి యాత్రలు
దండగ ముడుపులు తడుపులు దండగ కాంతుల్
దండగ అప్పులు చేయుట
దండగ కోటప్పయాత్ర తథ్యము భీమా !

ఆ॥వె॥ మగలు చచ్చిపోవ మగువలు విధవలౌ
వర్ణ సంకర మనివార్య మగును
సమర మాడనంచు సత్యాగ్రహము జేసె
భీముని యనుజుండు భీమరాయ ! !

## 20

## అరసం - విరసం

॥ అరసము వారైన విరసము వారైన
గొంతెత్తి కోతలు గోయుచుంద్రు
సాగించు రచనలు సమరభేరిని కొట్టు
అసలు పునాదుల నంటలేరు
నాల్కపై సమతయు నరనరాన కులము
దోబూచులాడును దొంగబుద్ధి
దర్శించు తిరుపతిన్ పారవశ్యము జెందు
మార్క్సు వేదాంతము మరచిపోవు

తే॥ చిత్తశుద్ధిలేని శ్రీశ్రీలు దాంగేలు
కమ్యూనిష్టు కంచు కాగడాలు
పరమ భక్తులాయె ప్రాచీన ఋషులకు
సమ సమాజనేత భీమరాయ ! !



హిందూ కులోన్మాది యిండియన్ క్రామేడు
భావ విప్లవముల బద్ధవైరి
దండెత్తకులముపై దమ్ములు లేవాయె
అస్పృశ్యతన్నచో హడలిచచ్చు
అగ్రకుల నిరుపేద లైక్యముకాలేరు
అడ్డగించు కులము ఆగ్రహించు
స్పృశ్యుల స్పృశ్యులు అసలు కలువలేరు
కల్లెరజేయును కలుష కులము

డ్డుగోడ కులము అడ్డమస్పృశ్యత
ర్గదృష్టి జంపు ప్రగతి జంపు
డ్డుగోడమరచి యరచెద రేలరా !
మ సమాజనేత భీమరాయ ! !

యాకు సోకె రామాయణ పిశాచి
కె కుల పిశాచి షోకులన్ని
్యనిష్టు రష్య కమ్యూన లిష్టాయె
క జననేత ! భీమ రాయ ! !

బర్గులోన వెంకన్న ప్రతిమను
ంబు జేసి పరవశించి
కవితల్లు శ్రీశ్రీ య ? మార్క్సిస్టు
ం రేద । భీమరాయ

## 21

# అంబేద్కరీయులు

సీ॥ అంబేద్కరీయులే అంబేద్కరీయులు
వాగర్భ శత్రువుక సిగ్గులేక
సిద్ధాంతములు నాస్తి రాద్ధాంతములు జాస్తి
సిగపట్లు జాస్తయ్యె సిగ్గులేక
ఆ సీమవారంచు నీ సీమ వారంచు
భేదాలు బోధించు బుద్ధిలేక
స్వార్థ ప్రయోజనాత్ బహునాయకత్వాలు
అంబేద్కరీయుల ఆశయాలు

ఆ॥వె॥ అర్థమైన ప్రముఖు నంబేద్కరే యంచు
అగ్రపీఠమిచ్చి యంజలించి
నీరు గార్చివేసె నీ మహోద్యమమును
పీడిత జననేత ! భీమ రాయ ! !

సీ॥ ఆవేశమందున నసమాన ధీరులు
అంబేద్కరీయులు అభినుతింతు
ఆవేదనమునందు అసమానశూరులు
అంబేద్కరీయుల కంజలింతు
ఘనముగా నిను మెచ్చు గాంధిని ఖండింప
అసమాన ఘటికులు అభినుతింతు
నీ యుత్సవాల్ చేయు నీ విగ్రహాలు నిల్పు
నవ భగీరథులు నే నంజలింతు



ఆ॥వె॥ ఏసు భక్తు డొకడు కృష్ణ భక్తు డొకడు
రామ భజనచేయు రంగ డొకడు
బౌద్ధ మతమటన్న పారిపోయెదరేం
పీడిత జననేత ! భీమ రాయ ! !

## 22

# హైందవ సంస్కృతి

సీ॥ బ్రాహ్మణులంచును బ్రాహ్మణేతరులంచు
బలిచేసె విభజించి కలుషమతము
అస్పృశ్యులంచు నంత్య కులజులంచు
వెలివేసి బలిచేసె కలుషమతము
ద్వేషించి దేశములన్ పోషించి కులమును
బలిచేసె దేశమున్ కలుషమతము
వక్రభాష్యాలతో వంచించి దేశమున్
బలిచేసె ప్రగతిని కలుషమతము

ఆ॥వె॥ బ్రతుక నీదుజాతి బలిపశువును చేసె
స్వకుచమర్దనమ్ము చావలేదు
ఆత్మవంచనమ్మె హైందవ సంస్కృతి
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ నంబూద్రిలకు దార్చె నాయరుల్ భార్యలన్
హుందాతనమ్ముగ ఛాందసముగ
తొలిరాత్రి నంబూద్రి తూగుటుయ్యాలలో
సమొరీను వధువును సత్కరించు
నంబూద్రి కౌగిలిన్ తామురీకుల స్త్రీలు
గర్భమ్ము దాల్చుట గౌరవమ్ము
రాజాధిరాజులు రాజ లాంఛనముల
రాణులన్ తార్చిరి బ్రాహ్మణులకు

ఆ॥వె॥ నీతిని విషయించి నిర్మూలనము జేసి
పరమ పూజ్యుడయ్యె బ్రాహ్మణుండు
విప్రజాతి నీతి విశ్వాస ద్రోహము
సమ సమాజనేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ నగ్న సతిని జూచి నిగ్రహముడిగి భర్త
విడిచె రెల్లు పైన వీర్యమెల్ల
ఋల్లు చూలిజన్న వెల్లడించవి నీతి
పీడిత జననేత ! భీమరాయ ! !



## 23

# మత కలహాలు

సీ॥ మతకలహాలలో మరణించు దళితులు
అగ్రకులోన్మాదు లాదరికె రారు
మతకలహాలలో మరణించు యాదవుల్
అగ్రకులోన్మాదు లాదరికె రారు
మతకలహాలలో మృతులు రజకాదులు
అగ్రకులోన్మాదు లాదరికె రారు
మతకలహాలలో మృతిజెందు బహుజనుల్
అగ్రకులోన్మాదు లాదరికె రారు

తే॥గీ॥ సద్దుమణిగిన తదుపరి పెద్దగాను
నంగలార్చుచు బరిమీది కరుగుదెంచి
అగ్రకులపెద్ద లాభాలనందుచుండు
పెద్దమోసముగాదటే ! భీమరాయ ! !

సీ॥ హిందూ ముసల్మాను లే కోదరులుగాను
బ్రతికిరి యీనాడు హత్యలేల
గద్దె దిగినవాడు గద్దె నెక్కినవాని
దింపంగ తంపుల దెచ్చిపెట్టు
పెద్దల స్వార్థమ్ము పేదల బలిచేయు
సామాన్య జనులకు శాపమయ్యె
రక్తపాతోద్భవ రాజ్యాధి కారము
నాశించు నేతల యంత మెపుడొ

ఆ॥వె॥ కుల మతాలెపుడును కూలదోయుటెగా?
మంచితనము నెపుడు పెంచలేదు
స్వార్థపరులచేత బలికోరు ఆయుధాల్
పీడిత జననేత ! భీమరాయ ! !

## 24

# దళితుల ప్రతినిధులు

సీ॥ దళితుల ప్రతినిధుల్ దండగరాయుళ్లు
దళితుల బాగును తలచరెపుడు
పార్టీల పాలేళ్లు కట్లుబానిసలైరి
పట్టించుకొనరాయె పతిత జాతి
అగ్రకులనేతల అడియాస కొలువులో
అమ్మి వేతురు పూర్తి హక్కులన్ని
పదవికై పైసకై పడుపాట్లు తప్పితే
దళితుల గోడవేమి తట్టదాయె

ఆ॥వె॥ మెదపలేరు నోరు మిన్ను మీదపడిన
దళితజాతి యెల్ల దగ్ధమైన
దాస్య జాడ్య జనిత దౌర్భాగ్యశేఖరుల్
పీడిత జననేత ! భీమరాయ !!



॥ హతుడైన పంగయ్య హతుడైన బలరాము
దళిత జనోద్యోగి దండు నడుపు
మంగక్క హతమైన మానభంగాలైన
ఉద్యోగులే ముందు కురుకుచుండ్రు
మాసాల వీరన్న మోసాలపాలైన
ఉద్యోగి బృందమే వీధికెక్క
రిజర్వేషన్లపై రేగు మంటలనార్ప
ఉద్యోగి బృందమే వీధికెక్క

ఆ॥వె॥ సద్దుమణిగినంక సావకాశమ్ముగ
పిల్లివోలె వచ్చి చల్లత్రాగు
బీము నేత్రులేని సిగ్గుమాలిన మంద
పీడిత జననేత ! భీమరాయ ! !

॥ ఉద్యోగు లోకవైపు నుద్యమాల్ నడుపంగ
దళితుల దద్దమ్మ దాగుకొనును
దళిత జనోద్యోగి దళితులకై పోర
తవ్వును గోతుల తాంత్రికుండు
ఈళ్లాళ్ల తగులడ్డ నుద్యోగులే దిక్కు
ఆచాలుకే రాడు మాచకమ్మ
ఈదగానె పదవి యుద్యోగులేదిక్కు
రొమ్మిచ్చి ముందుకు దుమకలేడు

తే॥గీ॥ ఇట్టి దద్దమ్మలందరు నుట్టికెక్క
నెటుల "కార్యాను" ముందునకేగ గలదు
నీ భయమ్ములు నిజమాయె నిజము తండ్రి!
పీడిత జననేత ! భీమరాయ ! !

25

# రిజర్వేషన్లు

సీ॥ రిజరువేషన్ల పై ధ్వజమెత్తు ద్రోహులు
ఖండించరే లంచగొండి తనము
రిజరువేషన్ల పై ధ్వజమెత్తు పందలు
దండెత్తరే గుప్త ధనముపైన
రిజరువేషన్ల పై ధ్వజమెత్తు మూర్ఖులు
ఆర్థిక సమతను నడ్డు టేల
రిజరువేషన్లపై ధ్వజమెత్తు గూండాలు
ధ్వజమెత్తరె దుర్వ్యవస్థ పైన

ఆ॥వె॥ ఇన్ని కారణమ్ములీ నిరుద్యోగమ్ము
బెంచివేయుచుండ పెద్దగాను
దళితజాతిహక్కు దగ్ధము జేతురే
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ రిజరువేషన్లపై ధ్వజమెత్తు కొజ్జాలు
కులతత్వమును బెంచుకొందురేల
రిజరువేషన్లపై ధ్వజమెత్తు ద్రోహులు
స్వపర భేదాలను చంపరేల
రిజరువేషన్లపై ధ్వజమెత్తు మూఢులు
అస్పృశ్యతాజాడ్య మణచరేల
రిజరువేషన్లపై ధ్వజమెత్తు దుండగుల్
కుల పక్షపాతాల గూల్చరేల



ఆ॥వె॥ పార్లమెంటొసంగె ప్రత్యేక హక్కుల
నంటరాని తనము మంటగలప
మంటగలపలేదు - మింటికి నెగబ్రాకె
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ నిన్న మొన్ననె గదా నీ చలువ వలన
దళితుల హక్కులు దక్కె నసలు
వచ్చిన హక్కులు వర్ధిల్ల వాయెనే
గోముఖ వ్యాఘ్రాల కుట్రవలన
పద్నాల్గుశాతము పబ్లిసిటీ స్టంటు
నాల్గైదు శాతమే నసుగుచుండె
తక్కిన శాతము దండుకొనుచునుండె
తగ్గదే యుద్యోగ దాహమింక

ఆ॥వె॥ అన్ని కులములందు నరిపేదలున్నారు
మధ్యనిరికి కులము మంటబెట్టె
చావకుండ కులము చావవు హక్కులు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ అక్కడక్కడుండు హరిజనోద్యోగులు
అసలులేని శాఖ లధికమోయి
ఓర్వలేనిమంద యూరకే గోలరా
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ మెరిటందు బాగేడు మిడినాగులెవ్వరు
దళితుల మెరిటును కొలవరేల
తరతరాల మెరిటు తన్నివైచెను గదా
దళితుల మెరిటేమి తక్కువయ్యె
యుగములశోభలో యుడిగిపోని మెరిటు
నిలిచి విజృంభించె దళితులందు
అగ్రజాతి మెరిటు అక్రమాల మెరిటు
పైసతో కొన్నట్టి ఫాల్సు మెరిటు

ఆ॥వె॥ తన్నుకట్టుచుండె కడజాతి మెరిటన్న
ముంచివేదురందు మించిపోయి
ధ్వజమునెత్తుచుండె రిజరువేషన్లపై
పీడిత జననేత ! భీమరాయ !!

సీ॥ అగ్రజాతి మెరిటు భారతీయుల జీర్ణ
బానిసత్వమునకు బాటవేసె
అగ్రజాతిమెరిటు అరులతో నేకమై
దేశద్రోహులకు తీసెదారి
దండెత్తువైరికి దండాలు బెట్టుచు
సాష్టాంగ పడిపోయె చవటమెరిటు
అగ్రజాతిమెరిటు అజ్ఞానమును బెంచి
కుట్ర సంస్కృతిబెంచి లూటిచేసె

ఆ॥వె॥ చిల్లర కులముల సృష్టించి వేలాది
దాస్య దృష్టి బెంచి మోసగించి
తిరిగి లేవకుండ తిరగలిలో త్రిప్పె
పీడిత జననేత ! భీమరాయ



సీ॥ నెహ్రూప్రధానిగ నీతుల బోధించి
బంధుకోటికి బంచె పదవులన్ని
శ్రీరంగనీతుల జెప్పుడు నిందిర
బంధుకోటికి బంచె పదవులన్ని
సీయమ్మ పదవిని చేపట్టు ప్రతిపెద్ద
బంధుకోటికి పంచె పదవులన్ని
బంధుకోటి తిరిగి బంధుకోటికి పంచె
పైసలుద్యోగాలు పదవులన్ని

ఆ॥వె॥ అగ్రకులజు లిట్లు అన్ని రంగాలను
కులముపేర కొల్లగొట్టివేసి
ధ్వజమునెత్తుచేల రిజరువేషన్లపై
సమ సమాజనేత ! భీమ రాయ !!

సీ॥ దారిద్ర్యరేఖను దాటదాయెను జాతి
నాల్గు శతాబ్దాల పాలనమున
అప్పులు మోపయ్యె నభివృద్ధియజ లేదు
నవ్వులపాలయ్యె నలువదేండ్లు
అగ్రరాజ్యముల మధ్య పోకచెక్కయ్యెను
ఇండియా ఏనాడొ నిండ మునిగె
కులము విజృంభించె గొరిగెను దేశమున్
తరిమి తరిమి తన్నె దళితజాతి

ఆ॥వె॥ అర్ధగోలుతనమె అగ్రజాతి మెరిటు
సంమదృష్టిలేని చవటమెరిటు
దళితుల పయిమోపు తప్పులన్నియు కూడ
దమ్ములేని మెరిటు భీమరాయ !!

26

# దళిత ఉద్యోగుల ప్రతిభ

సీ॥ సారధ్యము వహించి సామర్థ్యమును జూపు
హరిజనోద్యోగుల సరుకు కరుకు
స్వీయప్రతిభతోడ శిఖరాల కెగప్రాకు
హరిజనోద్యోగుల సరుకు కరుకు
అతి భయంకరమైన నవినీతి నరికట్టెం
హరిజనోద్యోగుల సరుకు కరుకు
కులపద్మవ్యూహాల కూల్చి యజేయులా
హరిజనోద్యోగుల సరుకు కరుకు

ఆ॥వె॥ కన్నులారగాంచి వినియును జెప్పులంర
తుచ్ఛజనము ప్రతిభ మెచ్చలేక
రెచ్చగొట్టుచుండె రిజరువేషన్లపై
పీడిత జననేత ! భీమ రాయ ! !



27

# పీడని పీడ

ఆ॥వె॥ విడిచిపెట్ట గలడు వేదాదిగ్రంధాల
యూడ్వగలడు బ్రతుకు హిందువుండు
బ్రతుకలేడు కులము బాసి క్షణమ్మును
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ సర్వ సంపదలను సంసారమును పీడు
తన్ని వేయగలడు దేనినైన
విడిచి బ్రతుకలేడు వెధవ కులమ్మును
పీడిత జననేత ! భీమరాయ

ఆ॥వె॥ సమ సమాజమన్న సాగించు యుద్ధాలు
తిరుగుబాటు లేవదీయగలడు
పిల్లిమొగ్గవేయు కులమడ్డు పడనేని
పీడిత జననేత ! భీమ రాయ! !

ఆ॥వె॥ మార్క్సును స్మరియించు మావోను స్మరియించు
హేతువాదిగాను మోతలెత్తు
పిల్లిమొగ్గవేయు కులమడ్డు పడెనేని
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ జాతి నమ్మగలడు స్వాతంత్ర్యమమ్మును
దేశము తెగనమ్ము దేవి నమ్ము
కులము నమ్మలేడు గుండె పగిలి చచ్చు
పీడిత జననేత ! భీమరాయ ! !

28

# చీరే లేదా

సీ॥ ఆర్య తీతెంచెను వర్ణవ్యవస్థను
సృష్టించి జాతిని చీల్చినారు
సంస్కృత మడుగిడి ఛాందస గ్రంథాల
సృష్టించి ప్రజలను పశులజేసె
ఆంగ్లేయు తీతెంచి యా సేతు హిమగిరి
నేకోన్ముఖము జేసి యేలినారు
ఆంగ్ల భాషేతెంచి యజ్ఞానమ్మును బాపి
విశ్వ విజ్ఞానమున్ పెంచివేసె

ఆ॥వె॥ నాటి కుల వ్యవస్థ నాటి సాహిత్యము
నేటికి మరియింత రాటు దేలి
భారతోర్వి ప్రగతి నురి తీయుచుండెను
పీడిత జననేత ! భీమరాయ ! !

సీ॥ ఏనాటి నుండియో యీ దేశమున నేడ్చి
గీర్వాణ భాషేమి యెరగబెట్టె
వైదిక భాషయై వైదిక ధర్మాల
బోధించి సమతను బూడ్చిపెట్టె
ఆంగ్లభాషేతెంచి యాంగ్లేయపాలన
నంత మొందించెను చింతలేక
విజ్ఞాన సంపదన్ వెదజల్లి పలికెను
స్వర్ణ యుగమునకు స్వాగతమ్ము



ఆ॥వె॥ ఆంగ్లభాష జాతి కాయువు పోసెను
సంస్కృతమ్ము ప్రగతి జంపివైచె
అరచి చచ్చుగాక గీర్వాణ మెదగదు
రెండికెంత తేడా కంటె భీమ ! !

సీ॥ సంస్కృత భాషలో సంస్కారశక్తులు
కాగడా పెట్టిన కానరావు
సంస్కృతి మృగ్యము సమతయు మృగ్యము
అవ లక్షణములన్ని యుండె గలవు
బ్రాహ్మణాధిక్యమే ప్రాణ సమానము
బ్రాహ్మణేతరులను పశులజేసె
గర్వించు మట్టాలు గీర్వాణమున నున్న
శవ సమానమ్మురా సంస్కృతమ్ము

తే॥గీ॥ కాల దోషము పట్టెను కుళ్లిపోయె
కాయకల్ప చికిత్సలు కాయలేవు
మొత్తుకున్నను మృతభాష బ్రతుకలేదు
దహన సంస్కారమే యిక తగును భీమ !

# పెద్ద దగా

సీ॥ గాంధీ ప్రవేశించె కాంగ్రెసు బలపడె
దైవమైపోయెను దయ్యమయ్యె
నేతగా నెహ్రూను జాతిప్రధానిగా
పెంచి గ్రూపిజము బోషించినాడు
ఓడెను పట్టాభి యుడికి పోయెను గాంధీ
గేలి చేసెను బోసు తోలివేసె
అటుచేసి యిటుజేసి యడ్డు దారులదొక్కి
నిమ్న జాతి సమస్య నీరుగార్చె

ఆ॥వె॥ నాటి విత్తనాలు నేటి లొసుగులకు
జాతిప్రగతి గాంధి చావమోదె
ఇన్ని జేసి గాంధి యెదిగె జాతిపితగ
పెద్ద మోసమిద్ది భీమరాయ !





# ఏకాత్మతా యజ్ఞము

సీ॥ ఏకాత్మతా యజ్ఞమెట చచ్చిపోయెను
హత్యలు జేయంగ మతపిశాచి
ఏకాత్మతాయజ్ఞ మెట మండిపోయెను
దళిత జాతియుల దంపటేయ
ఏకాత్మతాయజ్ఞ మెట నాశనంబయ్యె
భాషావిభేధాలు పడగవిప్ప
ఏకాత్మతా యజ్ఞమెట కాలిపోయెను
ప్రాంతీయ ద్వేషాలు పండ్లునూర

ఆ॥వె॥ టోకరాలనమ్మ లోకమెప్పుడొ మారె
పన్నగాల నమ్మ పశులులేరు
పనికి మాలినట్టి పన్నాగములు యేల
బెడిసికొట్టు తిరిగి భీమరాయ ! !

ఆ॥వె॥ కలుషితంబులైన గంగాజలమ్ములు
జాఢ్యములను బెంచు జనము చచ్చు
నంతెగాక భక్తులైక్యముగా జచ్చు
సొమ్ము మిగులు నంతె భీమరాయ ! !

## 31

# ప్రాచీన సంస్కృతి

ఆ॥వె॥ అడ్డగోలుతనము ఆది కాలమునుండి
ధరణి చెల్లుచుండె ధర్మముగను
ఉర్వి ధర్మమాయె యుగదాత బలిహత్య
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ సురను త్రావి త్రావి సురలైరి దేవతల్
అంటనట్టివారె యసురులైరి
పూజ్యులైరి సురులు పుణ్యగ్రంథాలలో
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ పతివ్రత అనసూయ పాతివ్రత్య పరీక్ష
మానభంగములకు మారుపేరు
బ్రహ్మ విష్ణు శివులు పచ్చికామాంధులు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ నిండుకొలువులోన పాండవేయుల పత్ని
వలువ లూడ జెరుకు పశుప్రవృత్తి
పచ్చి భారతీయ ప్రాచీన సంస్కృతి
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ ఘోరదారుణాలు ధర్మాలుగా జెల్లె
దారుణాలు లేని చరితలేదు
దారుణాలపుట్ట ధర్మశాస్త్రమ్ములు
పీడిత జననేత ! భీమ రాయ ! !

ఆ॥వె॥ గుట్టు రట్టుగాగ కులట కుంతీదేవి
చరణు గోరమాల మరచి యొడలు
గొలిచి చేయసాగె గొంతెమ్మపండగల్
పీడిత జననేత ! భీమరాయ ! !



## 32

# మూఢ విశ్వాసాలు

ఆ॥వె॥ మహిమలన్ని పులిమి మతమును స్థాపింప
మూఢనమ్మకాలు మోసులెత్తె
మంటకలిసిపోయె మానవప్రగతియే
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ రంగనాయకమ్మ రామాయణమ్ములో
మూఢనమ్మకాల మాడ పగిలె
రామచంద్రుడేడ్చె రావణబ్రహ్మేడ్చె
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ అర్జునర్జునంచు నార్తనాదము లేల
నురుము లురమగానె పిరికి జనము
అర్జున స్మరణేల నణుయుగమ్మునకూడ
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ జాతకాలునమ్మి జాతి నేలెడువాడు
మానవుండుకాదు దానవుండు
జాతకాలపిచ్చి ఘాతుకాలకు పుట్ట
విప్లవాలరేడ ! భీమరాయ ! !

ఆ॥వె॥ సాయిబాబముందు సాష్టాంగపడుచుండె
శాస్త్రవేత్తలెల్ల ఛాందసముగ
చంకనాకిపోయె శాస్త్రవిజ్ఞానము
విప్లవాలరేడ ! భీమరాయ

ఆ॥వె॥ చంద్రగోళమెల్ల సంచారమును జేసి
తిరిగివచ్చి చెప్పెనార్మ్ స్ట్రాంగు
చంద్రపూజలింక చచ్చి పోలేదయా
పీడిత జననేత ! భీమరాయ !!

ఆ॥వె॥ ముండ యెదురుపడగ ముండమోపిదికూడ
గండుమొగముబెట్టి మండిపడును
మూఢనమ్మకాలు ముండమోయు టెపుడో
పీడిత జననేత ¡ భీమరాయ !!

సీ॥ మూఢ విశ్వాసుల మురిపించి మరపించి
ప్రగతి విద్రోహులు ప్రభువులైరి
మూఢ విశ్వాసాల మోపుగా భోషించి
చలన చిత్రమ్ములు బలిసిపోయె
మూఢ విశ్వాసుల ముడుపుల జోరులో
గుడులు గోపురములు కొల్లలయ్యె
మూఢ విశ్వాసులు మూగ నీగల వోలె
జాతక శాస్త్రులు జాతి నేలె

తే॥గీ॥ మూఢ విశ్వాసి జాతికి చీడపురుగు
ప్రగతి విద్రోహి పాలిట పాడిబర్రె
బావ దాస్యము బెంచెడు స్వర్శవేది
భీమరాయ ! అంబేడ్కరో !! సమరసింహ !!!

ఆ॥వె॥ కులవ్యవస్థ స్రష్ట కుటిలుడు వెంకన్న
దిగెను నమెరికాలో దీటుగాను
ఇండియాను చెరచె నిక ప్రపంచము చెడు
పీడిత జననేత ! భీమరాయ !!





## అజ్ఞానులు

సీ॥ రజకాది బహుజనుల్ ధ్వజమెత్త లేరయ్యె
పైకులాలకు పచ్చి బానిసీంద్రు
గొడ్డు చాకిరిచేయు గడుపన్న నిండదే
పైకులాలకు బచ్చి బానిసీంద్రు
బట్టలు తికెదరు పల్లకీల్ మోతురు
పైకులాలకు పచ్చి బానిసీంద్రు
క్షవరాలు జేతురు క్షవరమై పోదురు
పైకులాలకు పచ్చి బానిసీంద్రు

తే॥గీ॥ అగ్రకులజుల మోసాల నరయ రేల?
మాలమాదిగ లన్నచో చులకనేల?
కుల పిశాచిని గూల్చంగ కలిసి రారె?
వీరి యజ్ఞానమేమందు భీమరాయ !!

34

# లంచగొండితనము

ఆ॥వె॥ దీపముండగానె తేరగా నింటిని
చక్కదిద్దుకొనెడు స్వార్థపరులు
బలిసి పోవ జాతి బలుసాకు తినుచుండె
సమ సమాజనేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ ఆంగ్ల ప్రభులు నాడు లింగాలె మ్రింగిరి
భారతోర్వి ప్రభులు బరితెగించి
పండిపోయినారు యిండియానే మ్రింగి
పీడిత జననేత ! భీమరాయ !!

ఆ॥వె॥ చీర పోతులన్ని సింహాసనంబెక్కి
పీల్చివేసె జాతి మూల్గులన్ని
మూల్గు లేనిజాతి ముందుకుపోలేదు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ లాంచనాలపేర లక్షల దిగమింగు
గార్దబాలె యెపుడు గద్దెలెక్క
సమ సమాజమెటుల సాక్షాత్కరించురా
సమ సమాజనేత ! భీమరాయ ! !



35

# శల్య సారథ్యము

ఆ॥వె॥ కీలుబొమ్మటంచు కెలుకుచుండు మతము
పిరికి మందుబోయు నరుల కెపుడు
వలదు వలదు మతము శల్య సారధ్యము
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ అద్భుతాలనెన్నొ యవలీల సృష్టించి
నిగ్రహించె మనిషి నిపుణమతిని
బాధలు పడుచుండె భగవంతు సృష్టించి
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ హద్దులెన్నొగీచి యడ్డుగోడల గట్టి
మనిషి మనిషిమధ్య మమత జంపు
మత ప్రవక్త యెపుడు మానవ ద్రోహిరా
సమ సమాజనేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ మనిషి హేతువాది మానవతావాది
సమత మమత బెంచు సాత్వికుండు
మార్చివేసె మతము మనిషి కసాయిగ
సమ సమాజ నేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ చచ్చి నంతభయము స్వార్థ మజ్ఞానము
పుటము బెట్టమతము పుట్టె నసలు
పుటము బెట్టి నపుడె పుటి మునిగిపోయె
పీడిత జననేత ! భీమ రాయ ! !

ఆ॥వె॥ వాస్తవమ్ము దెలుపు భౌతికవాదము
మాయ మాటలాడు మతము సతము
నిత్య మృత్యువయ్యె మతము మనిషిపాల
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ శక్తి యుక్తి భుక్తి సారథుల్ ప్రగతికి
ముక్తి భక్తి జూపు మొండిచెయ్యి
మొండిచేతి కేల దండగ పూజలు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ పెరిగిపోయె నరుడు విజ్ఞాన రంగాన
నరుడు పెరగలేదు నైతికముగ
పాత ఛాందసాలు పదుమారు వరకింతె
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ ధర్మ సూత్రములను ధాటిగా వల్లించు
తోటి మతముపైన తొడలు గొట్టు
ద్వేషవాణి మతము తేనె పూసిన కత్తి
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ మాట లందకాసి చేష్ట లందున లేదు
మతము బోధ చేయు మంచితనము
మాతృభూమి మతము మారణకాండకు
పీడిత జననేత ! భీమరాయ ! !



॥వె॥ రాతియుగము పోయె రోదసీ యుగమిది
మతము పిచ్చి హెచ్చె మనిషి నేలె
మతము మనిషిపాల మాయల్పకీరయ్యె
పీడిత జననేత ! భీమరాయ ! !

॥వె॥ తేనె లేదు కర్మ లేదు పునర్జన్మ
ఆత్మలేదు - అంతరాత్మలేదు
మనసె మనిషియగును మరణించు మనిషితో
పీడిత జననేత ! భీమరాయ ! !

॥వె॥ ఆస్తికుండు నింట నాస్తికుండు బయట
భీరువింట బయట ధీరు డగును
ఇంట చెల్లలేని ఈంత లిట్లుండురా
పీడత జననేత ! భీమరాయ! !

॥వె॥ మత్తు మందులన్ని మతము ముందేపాటి?
మత్తు మందువిరచు మందులుండు
మతపు మత్తు విరచు మందులు లేవయా
పీడిత జననేత ! భీమరాయ ! !

॥వె॥ మతము పిచ్చిపెంచు మత కూటముల వేల
ఉద్యమా లవేల? నూదరేల
హోరు పోరుపెంచు నూదర గొట్టాలు
పీడిత జననేత ! భీమరాయ ! !

36

## ఖలు స్వామ్యము

ఆ॥వె॥ హలముబట్టి కూలి యవనిని బోషించు
కలము బట్టి కవులు ఖలుల మెచ్చు
కవులు మారినపుడె ఖలుస్వామ్య మంతమౌ
పీడిత జననేత ! భీమరాయ !!

37

## మతము – మత్తుమందు

సీ॥ పాపాల భారము భగవానుపై నెట్టి
ఘాతుకాల్ చేతురు భక్తకోటి
పరిహార కర్మలే పాపహరము లంచు
హత్యల జేతురు భక్తకోటి
చేసిన పాపాల జెప్పిన జాలంచు
కొంపలుగూల్తురు కోతిమంద
ఫలపుష్పతోయముల్ పాపహరము లంచు
దోపిడీల్ జేతురు దొంగమంద

ఆ॥వె॥ తప్పుచేయవచ్చు తప్పించుకొనవచ్చు
లాభసాటి దిద్ది లాసులేదు
మతము మత్తుమందు మంచివ్యాపారము రైతు
సమ సమాజనేత ! భీమరాయ !!



ఆ॥వె॥ విస్తరిల్లుచుండె విజ్ఞానశాస్త్రము
విశ్వశాంతి సమత పెరుగుచుండె
మధ్యనిరికి మతము అధ్వాన్నముగ జేసె
పీడిత జననేత ! భీమరాయ!!

ఆ॥వె॥ మోసగాడు కాడు నాస్తికు డెప్పుడు
వాస్తవాలు దెలుపు హేతువాది
ఆస్తికుండు పచ్చి యాషాఢ భూతిరా
పీడిత జననేత ! భీమరాయ !!

సీ॥ సృష్టించి దేవుళ్ల సృష్టించి భ్రమలను
ఆస్తికుండు మనిషి కెసరుబెట్టె
విభజించి మనుషులన్ విభజించి దేవుళ్ల
కుస్తీలు పట్టించు – ఆస్తికుండు
ధర్మాల మరి సూక్ష్మ ధర్మాల సృష్టించి
నీతికెసరు వెట్టు – ఆస్తికుండు
గోసాయి చిట్కాల నాశలను రగిల్చి
మోసాల పాల్జేయు – ఆస్తికుండు

తే॥గీ॥ ఆస్తికుడు చేయు ఘోరాల నాస్తికుండు
చేయలేడయ్య ఆ దృష్టి చేయనీదు
దుష్ట విశ్వాస భృత్యుడు – ఆస్తికుండు
భావ విప్లవ సామ్రాజ్య సార్వభౌమ !

ఆ॥వె॥ కులపిశాచి స్రష్ట కుటిలుడు కృష్ణుని
మరచి బ్రతికినపుడె భారతోర్వి
కుల పిశాచి మరచి కళకళ లాడురా
పీడిత జననేత ! భీమరాయ !!

## వీరపూజ

ఆ॥వె॥ వీర పూజ జాస్తి భారతదేశాన
వీరులెల్లమారి వేల్పులైరి
వేల్పులు గుమిగూడి వేధించే దేశమున్
పీడిత జననేత ! భీమరాయ !!

ఆ॥వె॥ మరణ మాపవచ్చు గరళము సేవించి
విరిచి వేయుజాతి వీరపూజ
వీర పూజకంటె విష సేవనము మేలు
పీడిత జననేత ! భీమరాయ! !

ఆ॥వె॥ వ్యక్తి పూజ హెచ్చ వ్యక్తిదేవుడగును
అహము బలిసిపోయి అంధుడగును
అంధు డాగ్రహింప నంధకారమె ప్రాప్తి
పీడిత జననేత ! భీమరాయ !!





## బాబుజీ

మోహించె బాబుజీన్ మూడు దశాబ్దాలు
ఘన కేంద్రమంత్రిగ జనత మెచ్చ
దూకెను బాబుజీ రాకెటు తలదన్ని
స్వాతంత్ర్య సమరాన జనత మెచ్చ
భాసిల్లె బాబుజీ బాంగ్లా రణమ్మున
విజయ సారధియంచు ప్రజలు మెచ్చ
దాటెను బాబుజీ చావ లేదంచును
నిమ్న జాతీయుల నిపుణ శక్తి

గీ॥ బాబుజీ స్వర్ణ పదవికి ప్రాణమిచ్చె
బాబుజీ ప్రతిభకు బహిః ప్రాణమయ్యె
ప్రతిభ మెచ్చదు కులపక్షి భారతోర్వి
భీమరాయ ! అంబేద్కరో ! సమరసింహ !!

సాగెను సొంతము సచివుడై బాబుజీ
నెహ్రూ ప్రధానిగ నిష్క్రమించె
మనగల్గె బాబుజీ మంత్రి వరేణ్యుగా
శాస్త్రి ప్రధానిగ నిష్క్రమించె
ఛాలెంజిగా సాగె సచివుడై బాబుజీ
ఇందిరా ప్రభుతకు రంధి పుట్టె
శంఖంబు పూరించె సచివుడై బాబుజీ
మురార్జి దేశాయి మురిగి పోయె

ఆ॥వె॥ అంద రేకమైరి అందించె మకుటమ్ము
చరణుసింగు మోజు తీరిపోయె
ఇండియా ప్రధాని యెపుడౌను బాబుజీ ?
పీడిత జననేత ! భీమ రాయ ! !

ఆ॥వె॥ బాబుజీ ప్రధాని పదవి ఖాయ మటందు
నాశపడెను జాతి మోసపోయె
కుల విషోరగముల కుట్ర లిట్లుండురా
పీడిత జననేత ! భీమరాయ ! !

40

# సంజీవయ్య

సీ॥ అల చెన్నపురిలోన నిల కరునూలులో
సింహాసనం బధిష్టించినాడు
ఇల భాగ్యనగరులో నలఢిల్లీపురములో
సింహాసనం బధిష్టించినాడు
అఖిల భారతజాతి యవ్యాజ సత్ప్రేమ
సింహాసనం బధిష్టించినాడు
అనితర సాధ్యమౌ అతులిత సత్కీర్తి
సింహాసనం బధిష్టించినాడు

ఆ॥వె॥ జాతిగాధ హృదిని జ్వాలలు రేపంగ
మోము పైన నవ్వు మోహరింప
మంచి పంచు మంచి మనిషి సంజీవయ్య
సమ సమాజనేత ! భీమరాయ ! !



41

# నందనార్ హరిశ్చంద్రుడు

ఆ॥వె॥ ఆంధ్రదేశ మేద నలనాడు నీవేద
టౌను లోన లేదు ఉర్విణాంధ్ర
సేతువయ్యెనాడు శ్రీహరిశ్చంద్రుండు
పీడిత జననేత ! భీమ రాయ! !

ఆ॥వె॥ ఊపివేసె జనము నుగ్రసింహుల జేసె
లేవలేని జాతి లేపి నిలిపె
వాడి వేడి కల్గు వాగ్ధాటి హరిసొత్తు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ అరిభయంకరుండు నంబేద్కరీయుండు
జంకుగొంకులేని జాతినేత
కదలి వచ్చినాడు కదలి వచ్చితి వీవు
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ హరియె దారితీసె హరి వెంట వచ్చితి
ఆంధ్రదేశమందు నడుగు నిడితి
ఆంధ్ర జాతిపేరు హరి నాడు నిలబెట్టె
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ ఓర్వ లేదు మిత్రి యోర్వలే దొంగోలు
ఓర్వలేక రైలు ఒరిగిపోయె
ఒరిగి పోయెను హరి యొరిగి పోయెను జాతి
పీడిత జననేత ! భీమరాయ ! !

ఆ॥వె॥ చావు కబురు దెలిసి స్థాణు వై పోతివి
మాట పెగల లేదు మతి భ్రమించె
ఎంత ప్రేమ నీకు నెక్కెక్కి యేడ్చితి
పీడిత జననేత ! భీమరాయ ! !



## 42

# ప్రవక్తల తీరు

ఆది దేవుడైన అల్లాయె పంపిన
తుది ప్రవక్త నంచు మదిని నమ్మ
వాడె ముస్లి మనెను పైగంబరు ప్రవక్త
పీడిత జననేత ! భీమరాయ ! !

దైవ పుత్రుడనంచు తనె మార్గమంచును
నమ్మకొన్న వాని కొమ్ముగాచి
యన్ని దీర్తునని యె యానాడు యేసయ్య
పీడిత జననేత ! భీమరాయ ! !

అన్య చింతలేక తన్నదా గొలిచెడు
భక్త జనులనెల్ల బాధలందు
నాదు కొందుననియె యాదవ కృష్ణుడు
పెద్ద స్వార్థపరుడు భీమరాయ ! !

బ్రాహ్మణేతరుండు బ్రాహ్మణులకు మ్రొక్క
బ్రాహ్మణుండు మ్రొక్క బ్రాహ్మణులకు
బ్రాహ్మణేతరునకు బ్రాహ్మణుల్ మ్రొక్కరే ?
పీడిత జననేత ! భీమరాయ ! !

44

# మరాట్వాడ విశ్వవిద్యాలయము

సీ॥ నైజాము చేతిలో నలిగిపోయె నటంచు
నే మరాత్వాడకై కుమిలి నావొ
సంయుక్త మహరాష్ట్ర శాపమే యగునంచు
నే మరాత్వాడకై కుమిలినావొ
నావికుడే లేని నావ యయ్యెనటంచు
నే మరాత్వాడ వర్ణించినావొ
అవ్యాజప్రేమను నాజ్యమ్ముగా బోసి
నే మరాత్వాడను నేదినావొ

తే॥గీ॥ విశ్వ విద్యాలయమ్ము నీ పేరపిల్వ
ఆ మరాట్వాడయే నిన్ను విస్మరించె
విలయ తాండవ మాడెను కులపిశాచి
పుణ్యభూమి కృతఘ్నుల పుట్టినిల్లు

ఆ॥వె॥ యూనివర్సిటీలు ఊళ్లను జిల్లాలు
పేరు లేని వారి పేర వెలసె
నీదు పేరుబెట్ట నిప్పుల వర్షమా
పీడిత జననేత ! భీమరాయ !!

# తోడు దొంగలు

సీ॥ బ్రాహ్మణాధిక్యమే పరమా వధిగనెంచ
బ్రాహ్మణుల్ దేశమున్ పాడుచేసె
ఇస్లాము మతవ్యాప్తి యేకైక లక్ష్యమై
ముస్లిముల్ దేశమున్ ముంచివేసె
తమ తమ పెత్తనాల్ తరతరాలుగ సాగ
చీల్చిరి దేశమున్ చేతులార
మానవాళి యనగ ముస్లిముల్ బ్రాహ్మణు
లన్యులు మానవుల్ కానె కారు

ఆ॥వె॥ వీరి స్వార్థ ఫలమె పారు రక్తపుటేర్లు
పారుచుండ నింక పెరుగుచుండె
ఖడ్గదారి యొకడు తడిగుడ్డ యొక్కడు
సమ సమాజనేత ! భీమ రాయ ! !

# కుల మదోన్మాదము

సీ॥ గ్రామము మహికారు నమరావతీ జిల్ల
పరికి ముగ్గుల దోర్తు పంతులమ్మ
పాఠ్య గ్రంధస్తము డాక్ట రంబేడ్కరు
జీవిత చరితమ్ము సిలబ సయ్యె
అస్పృశ్యుడైనట్టి యంబేడ్కరుని గాధ
చదువ నస్పృశ్యులై పోదురంచు
పసివారి మనసుల విషపూరితము జేసి
చింపించె పేజీల చీడపురుగు

ఆ॥ వె॥ నల్వదేండ్లు గడచె నవ భారతోర్వికి
చావ దాయె నంటు చేవ దేలె
చంకనాకి పోయె జట్టాలు గిట్టాలు
సమ సమాజనేత ! భీమరాయ ! !

సీ॥ వేదాల శోధించి వేద పండితుడైతి
వస్పృశ్యుడవె యింక హైందవులకు
రాజ్యాంగ స్రష్టవు రాజ్యమ్ము నేలితి
వస్పృశ్యుడవె యింక హైందవులకు
విజ్ఞాన వేత్తగా విఖ్యాతి గాంచితి
వస్పృశ్యుడవె యింక హైందవులకు
నవ భారతోర్వికి నాంది పలికితి వీవు
అస్పృశ్యుడవె యింక హైందవులకు

ఆ॥వె॥ దబ్బు వరకు కులము దాప దస్పృశ్యత
హతము జేసి దబ్బు హైందవులను
స్మరణ చేయు నిన్ను ఛాందసోన్మాదులు
కీడులోనె మేలు కూడె భీమ !

ఆ॥వె॥ అణగ దొక్కె స్త్రీని హైందవ ధర్మము
వెలుగు నొసగినావు వెలది కీవు
వెలది మరచె చరిత కుల మదోన్మాదియై
వెఱ్ఱి పనిని జేసె భీమరాయ !



# తప్పొప్పుల పట్టిక

| పుట | పంక్తి | తప్పు | ఒప్పు |
|---|---|---|---|
| 6 | 6 | వ్యవస్త | వ్యవస్థ |
| 13 | 3 | నరాలుడిగి | ఊడలుదిగి |
| 14 | 9 | ముస్లిము | మస్లిము |
| 17 | 11 | వెలివేసే | వెలివేసె |
| 18 | 9 | జాటెటి | జాది |
| 20 | 9 | పశాచి | పిశాచియు |
| 21 | 17 | శతాబ్ధాలుగ | దశాబ్దాలుగ |
| 22 | 20 | మాలలనినవాని | మాలలనిన |
| 23 | 18 | కవునకు | కవులకు |
| 25 | 1 | ఉన్నట్టు | నన్నట్లు |
| | 3 | పనిముట్టు | పనిముట్లు |
| 26 | 4 | శిగబట్టి | సిగబట్టి |
| 34 | 1 | దేవుడంచు | దేవుడటంచు |
| 35 | 5 | ఖడ్గదారల | ఖడ్గదారుల |
| 39 | 20 | సమరనీతి | నమరనీతి |
| 44 | 19 | చేయు | చేయ |
| | | విగ్రహలు | విగ్రహాల్ |
| | 20 | నంజలింతు | నభినుతింతు |
| 48 | 7 | కట్లు | కట్టు |
| 49 | 7 | రిజర్వేషన్లపై | రిజరువేషన్లపై |
| 50 | 8 | ధ్వజమెత్తరె | ధ్వజమెత్తరే |
| 56 | 7 | యజ్ఞానమ్ము | యజ్ఞానము |
| | 8 | పెచి | పెంచి |
| 61 | 15 | ఘాతుకాలకు | ఘాతుకముల |
| 69 | 7 | ఆస్తికుడు | ఆస్థికుండు |
| | 19 | ఆస్తికుడు | ఆస్థికుండు |
| 71 | 4 | సమారాన | సమరాన |
| 75 | 9 | చిత | చింత |
| 78 | 1 | నెంచ | నెంచి |
| 79 | 19 | పలికితిపీవు | పలికితీవు |



శ్రీ రావూరి ఏకాంబరం

# జీవిత విశేషాలు

పూర్తిపేరు : రావూరి ఏకాంబరం ; తల్లిదండ్రులు : రావూరి అంజయ్య, రావూరి గంగమ్మ ; పుట్టిన తేది : 10-9-1924 ; జన్మస్థలం : నల్లకుంట గ్రామం, ఉరుటూరు శివారు, పామర్రు తాలూకా, కృష్ణా జిల్లా. విద్యాభ్యాసం: హిందూ హైస్కూల్, హిందు కాలేజ్-కాకినాడ ; ఉద్యోగాలు: జె. హెచ్. కృష్ణమూర్తి ప్రోత్సాహంతో నిజాం షుగర్ ఫాక్టరి-షక్కర్ నగర్‌లో తొలి ఉద్యోగం. 1959లో శ్రీ బొజ్జా అప్పలస్వామి, బత్తిన సుబ్బారావుల ప్రత్యేక ప్రయత్నం వల్ల సమాచార శాఖలో ఎడ్యుకేషనల్ ఆర్గనైజర్ ఉద్యోగంలో ప్రవేశం.

1936-37లో కుసుమ ధర్మన్నకవి ద్వారా ప్రభావితులై నిమ్నజాతి ఉద్యమంలో చేరారు. 1952 లో గుడివాడ (రిజర్వుడు) శాసనసభ స్థానానికి షెడ్యూల్డు కాస్ట్ ఫెడరేషన్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 1955లో గన్నవరం (జనరల్) నియోజక వర్గానికి పోటీచేసి ఓడిపోయారు. ఆంధ్ర ప్రొవెన్సియల్ షెడ్యూల్డు కాస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు. ఆది ఆంధ్ర డ్రమెటిక్ సొసైటి డైరెక్టరు. అంబేద్కర్ ఆంధ్రదేశ పర్యటనలో గుడివాడలో ఆయన చేసిన ప్రసంగాన్ని తెలుగులోకి అనువదించారు. అంబేద్కర్ మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు.

అభిరుచి: అంబేద్కరిజం; కవితా గురువులు; శేషాద్రి శేషాచార్యులు; విద్యాదాతలు: పెదనాన్న కుమారుడు రావూరి మున్నయ్య, మల్లి పెద్ది దశరథరామయ్య చౌదరి, పోలుకొండ భద్రయ్య కవి; అభిమాన రచయితలు: అంబేద్కర్, కవిరాజు త్రిపురనేని రామస్వామి, గుర్రం జాషువా, డా॥ బోయి భీమన్న, రంగనాయకమ్మ. సి వి, అత్తోట రత్నకవి, మహానాటి కవి వేమనాచారి; ఆపద్బాంధవులు: బొజ్జా అప్పలస్వామి, బత్తిన సుబ్బారావు; రాష్ట్రంలో అంబేద్కర్ ఉద్యమానికి పాటలు, పద్యాల ద్వారా దళితుల్ని ప్రభావితం చేశారు.